Ha[illegible]nadra[illegible]

Sangramam.

A D[illegible]a in 6 Acts.

(4[illegible])

[illegible]HED BY,

R[illegible] Row & Son

Booksellers & Publishers,

VIZIANAGRAM

Printed at S. R. V. Press,

VIZIANAGRAM.

1925.

 (Price As. 1[illegible])

[illegible]

వెల. రూ. 1-0-0

పరశురామ గర్వభంగము

[illegible] నాటకము. ఇట్టిదివఱ కెవ్వరును రచించియుండలేదు. [illegible] పద్యశక్తి, [illegible] కార్యదక్షత. [illegible] రసవంతములగు పద్యములు గల [illegible] యోగ్యముగనున్నది.

వెల. రూ. 0-10-0

స్త్రీసాహసము

[illegible] నాలుగంకములు నాటకము. [illegible]

[illegible]

వెల. రూ. [illegible]

శ్రీ

హనుమద్రామ సంగ్రామము.

అను

[శ్రీరామాంజనేయుల యుద్ధము.]

చక్కావి పాట...

విజయనగరము బుక్కుసెలర్సు

ఆర్. సంజీవిరావు అండ్ సన్ వారిచే,


ప్రకటితము.

స్వకీయ
శ్రీరామానుజ విలాస ముద్రాక్షరశాలయందు ముద్రితము.
విజయనగరము,

1925.

[వెల రు 0-12-0లు.

దురా:



హనుమద్రామ సంగ్రామము.

నాంది

మ॥ చిరభాగ్యోదయ హేమభూతము శుభ ♦ శ్రీకారణంబున్ ఈ
శ్వర బృందారక మానివందిత ముమా ♦ పద్మాయతాక్షీమ
హారసంసేవిత మార్యరక్షణము, న ♦ ద్యచ్ఛత్రుసంహార మ
వరరామ ప్రభుపుణ్య పాదరజమే ♦ పాలించుమిమ్మెప్పుడున్.

ప్రథమాంకము.



(యయాతియు, మంత్రియగు విశారదుండును ప్రవేశించుచున్నా[రు]

యయా—మంత్రివర్యా! విశారదా!

తే॥ గీ॥ మఖములన్నిటియందును ♦ మహినిమరగ
యాగమేగొప్ప; యదిచేసి ♦ యలరువారు
నిందిరామనోహరుకృప ♦ నందగలిగి
చెలగుదురటంచు మహాత్ములు ♦ చెప్పుచుంద్రు

ఉ. తాపసచంద్రులార! కడు ♦ ధన్యతనందెను నాదుజన్మ;
నారద — మీ కృపారసము ♦ నెంతయు నావయిఁ బాఱఁజేసినన్
బాపములెల్ల బాయదగు ♦ మార్గము జూపఁగఁ బనారికిన్
శ్రీపతికిన్ బ్రియంబుగను ♦ జెచ్చెరయా గమ్ముఁజేతు ధాత్రిలోన్.

తాపసోత్తములారా! ఈదీనునియెడలఁ గృపఁబూని కృతార్థునిఁ జేయఁ దలంచివచ్చిన మీపాదపంకేరుహంబుల కనేకనమస్కారము లాచరించుచున్నాను.

తే॥ గీ॥ మీపదధూళి సోకగా ♦ నాదు భవన
మెట్టిపుణ్యంబుగావించి ♦ యొగడియుండె
పూర్వజన్మంబునందునఁ ♦ బుణ్యులార
కంటిమిము నేడు ధన్యతఁ ♦ గంటిఁగాదె

వసి — రాజా!

తే॥ గీ॥ అఖిలదానవ్రతమ్ముల ♦ కాటపట్టు
నాశ్రితావనంబునకును ♦ నమరభూజ
మట్టియిక్ష్వాకువంశంబు ♦ నందుజన్మ
మంది యశమందుచున్నాడ ♦ వవనిపాల.

అగ —

మ. జలజాతాప్తకులాబ్ధి పూర్ణశశివై ♦ జన్మించి ధర్మంబుఁ జె
న్నలరన్ బాలనమాచరింపుచుసమ ♦ ద్యత్కీర్తిఁ నింగాంచుచున్
ఖలులన్ దుష్టుల నీచమార్గపరులన్ ♦ దండించు నీచేతనున్
వడియాగం బొనరింపఁజేయుటది మా ♦ భాగ్యంబు రాజోత్తమా.

అత్రి — తే॥ గీ॥ నిరతసత్యవ్రతంబున ♦ వరలుచుండి
యంబుజాక్షు పదములు మ ♦ నంబునందు
నిలిపి సేవించునట్టి భూ ♦ నేతలెల్ల
మాకు మిత్రులౌదురు సుమా ♦ మానవేంద్ర.

దుర్వా—తే॥గీ॥ యాగములు జరుగుస్థలము ♦ లాటపట్లు
మాధవపదాబ్జచింతనల్ ♦ పరమహితులు
భూరిహరికథాశ్రవణంబు ♦ భోజనంబు
గాంగ జరియింపుచుందుము ♦ తృప్తలేశ.

విశ్వా—

ఉ. అంతటియశ్వమేధము ధ ♦ రాధిపులెల్లరు మోదమందగా
స్వాంతమునందు శ్రీధవుఁడు ♦ సంతసమందగఁ జేయనెంచి భా
స్వంతకులప్రసిద్ధి కొక ♦ వన్నెను బెట్టుచునుంటివీవు భూ
కాంత! త్వదీయకీర్తి త్రిజ ♦ గంబులయందున వెల్గిమించదే.

నార—రాజేంద్రా! పుట్టినభూపతులందఱును యాగంబు సేయరు. ఎవ్వరో నూటికొక్కరు సేయుచుందురు. నీపురాకృతసుకృతంబున జేసి, నీకీకోర్కి జనించినది. నీయుద్యమంబునకు సంతసించి తపోధనులందఱు నేతెంచియున్నారు. వీరిపాదారవింద సందర్శనంబున నీజన్మము ధన్యతవహించినది. కావున యథావిధిగ వీరిని నర్ఘ్యపాద్యాదివిధులం బూజింపుము. (తనలో) ఈమధ్య నెక్కడను గలహంబు సంప్రాప్తించియుండకపోవుటచేత నాచిత్తంబంతయు నదియొక తీరుగనున్నది. కలహము లేనిదినంబు నాకుపవాసంబుతో సమానము. ఇప్పుడీ సభయందే దేనిం గలహము వాటిల్లజేసి నాపొట్టనింపుకొనవలెను.
(ఆలోచించుచున్నాడు.)

యయా—(మంత్రింజూచి) మంత్రీ! ఈతాపసోత్తముల బూజింపవలయునుగావున బంగారుకలశముతో విమలసలిలంబును దెమ్ము.

మంత్రి—చిత్తము. (నిష్క్రమించి వెంటనే కలశముతో నుదకము దెచ్చి యిచ్చును.)

యయా—(పీఠమునందుకొని మొదటవసిష్ఠుండు మొదలగువారి పా

తంబులను గడుగుచున్నాడు.)

నార—(తనలో) మంచియుపాయముతోచినది. (విశ్వామిత్రునితో రహస్యముగ) విశ్వామిత్రా! చూచితివా? ఈయయాతిమహ ర్యాడ! నిన్ను బరాభవించుటకే యిక్కడకుఁ బిలచినాఁడు. కాకున్నచో నపరబ్రహ్మవగు. నిన్నువీడి తొలుత వసిష్టుని బూజించునా! నీకిది బాగున్న దేమోకాని నాకు మాత్రము బాగులేదు. నీవీసమయంబున మౌనముఁదాల్చి యూరకుంటి వేని నిన్నశక్తునిగఁ బరిగణింతురు.

వసి—(తనలో) కలహాభోజనుండేదియో విశ్వామిత్రునకు బోధించుచున్నాడు. ఈవిశ్వామిత్రుండతనివచనంబుల వినియే దేనిపోరాటంబు గల్పించుకొనఁడుగదా.

యయా—(కలశంబును విశ్వామిత్రునియొద్దకు దెచ్చి) తాపసోత్తమా! నీపాదంబు లిటుదెమ్ము.

విశ్వా—(కోపముతోఁదన్ని) ఛీ! నీయర్ఘ్యపాద్యంబు లెవ్వరికి గావలయును?

మ॥ సరసీజాప్తకులంబునంబొడమి శా ♦ స్త్రజ్ఞానముస్నేర్చి సాం
పరయన్ విద్యలనన్నియుం జదివి స ♦ త్యంబే సహాపల్కుచున్
వరయాగంబును జేయఁగాఁదలఁచి స ♦ ద్భావంబునంబిల్చి యీ
కరణిన్ నన్నుబరాభవించెదవుగా ♦ హ్మాపాలవంశాధమా.

ఔరా! దుర్మదాంధా! నాకిట్టియవమానంబు గూర్చుటకేనా నన్ను రావించితివి.

2. అనుబంధము.

నార—(తనలో) విశ్వామిత్రకోపాగ్ని యంకురించినదే.

వసి—(తనలో) ఈతనికకారణంబుగఁగోపముజనించెనదేమిచెప్పుమా!

యయా—(తనలో) ఈముని శార్దూలంబున కాగ్రహముగల్గినంతటి

మహాపచారంబును నే నేమి కావించియుంటిని (ప్రకాశముగా)
మునికులతిలకా! అకారణంబుగ నాపైనేలయాగ్రహించెదవు?

మ॥ అనఘా! నాదుశరీరమున్ దగిలి పా ♦ దాబ్జంబులు న్నొచ్చెగా
యని శంకితచుచునుంటిగావున సము ♦ ద్యత్ప్రీతి వీక్షించి నీ
ఘనపాదంబులొసంగు మొత్తెద, మహా ♦ గ్రంబేలపూనంగకా
రణమొక్కింతయు గానరాదు చెపుమా ♦ రాజత్కృపాశాలివై

(పాదంబులు బట్టుకొనును)

విశ్వా—(కోపముతో) ఓరీ! దుర్మతీ నాపాదంబులుమాత్రమే నొచ్చుటలేదురా! శరీరమంతయు మండుకొనిపోవుచున్నది. అధురా! ఎంతసాహసకార్య మాచరించితివి! ఇట్టివాఁడవని తెలిసియున్నచో నేను రాకుందునుగదా!

యయా—(కరంబులుమోడ్చి) మహానుభావా! నిరంతరకరుణామయా!

తే॥ గీ॥ కారణంబిసుమంతయుఁ ♦ గానరాదు
కోపమూననేటికి ముని ♦ కుంజరేంద్ర
తెలుపుమాదోషముండిన ♦ దిద్దుకొందు
మ్రొక్కెదను నీకు మఱియింత ♦ మ్రొక్కువాఁడ

నార—(విశ్వామిత్రునిజూచి) నీయాగ్రహంబునకుగారణంబు దెలుపకుండ నాగ్రహించిన ప్రయోజనంబేమున్నది. పాపమీరాజు చేసిన యపకారమేదియో తెలుపుము. దిద్దుకొందుననిపలుకుచున్నాఁడు.

విశ్వా—(యయాతింజూచి) ఓరీ! నృపాలాధమా! నీకుగారణంబు దెలింగింపవలయునా! నీవుజన్మించుటంజేసి స్వచ్ఛమైన సూర్యవంశంబునకుగూడ కళంకమువచ్చెనుగదా? ఔరా! నాహోమహిమంబు నెఱింగియు నీవిట్లుగావించితివిగా! సూర్యవ

శపురాజులకుఁ బురోహితుండు గదాయనితలంచి, యువ్వసి
ష్ఠుండేప్రథమపూజకర్హుండని తెలంచితివిగాఁబోలు! మున్ను
త్రిశంకునికై సృష్టికిఁ బ్రతిసృష్టిఁగావించి యపరబ్రహ్మయని
పేరందిన యీ విశ్వామిత్రుండుండెనని తెలియంగవుగాఁబోలు
రాజ్యమదాంధత్వమునఁ గన్నులు గానకుంటివా!

తే॥ గీ॥ ఎండగాయుఁగ వెఱచును ♦ నినుఁడు మదిని
వాయువైనను దిరుగడు ♦ భయముఁబూని
మృత్యువైనను నిరతంబు - వెఱచుచుండు
నేనయొక్కింతయల్గిన ♦ హీనచరిత.

నాముం దీతాపసులెంత విష్ణుబ్రహ్మరుద్రాది దేవతలెంత?

వసి—(విశ్వామిత్రునిజూచి) విశ్వామిత్రా! నీవేదియో యకారణం
బుగఁ గలహంబు సేయుచుకొనుచుందువుగాని మరియొండుచూ
డవు. అందఱము నిచ్చోటి కొక్కసారియేవచ్చితిమి అంద
ఱ నీతండు పూజించినాడు. నన్నుబూజించినాఁడని నీకీ కడు
పుబ్బుఁవనమేల? ఇట్టి యనవసర కలహంబును బెట్టుకొనక
శాంతమువహించి కార్యముజరుగునట్లు చూడుము.

విశ్వా—వసిష్ఠా! ఇంతమందిమునులలో బ్రథమపూజ నందగలిగితిని
గదాయని సంతసంబున నిట్లుపలుకుచుంటివిగాఁబోలు! కాకు
న్నచో మాతగవుఁదీర్పుమని నిన్ను బొట్టును గాటుకయుబెట్టి
యిచ్చటికెవ్వరు పిలిచినారు? సూర్యవంశపురాజులకుఁ బురో
హితుండవై యుంటంజేసి, యీశతుండీబాలిశుఁడీ నృపాధ
ముండిట్లుమునులనెల్లఁ దృణీకరించి నిన్నుఁ బూజించినాఁడు.
ఇతనిచే నేను ప్రథమపూజనందుటకు సూర్యవంశజులకు బు
రోహితుఁడనై యుండిన బాగుండునుగదా!

వసి—ఔరా విశ్వామిత్రా! నీవుఁ గోత్రములని మతేమియు దెల్పిన

తు. ధరాభారంబు వాపుటకును, భక్తజనంబుల రక్షించుట కును, నిఖిలతాపస జనాభీష్టంబులఁ దీర్చుటకును, భక్తరక్షణపరాయణుండును. శ్రీమదిందిరా సుందరీహృదయాబ్జ భాస్కరుండును, సనకసనందనాది మునిబృందపూజితుండును, నగు నమ్మహావిష్ణువు లీలామానుషవిగ్రహుండై సవితృవంశంబున జన్మించునని యెఱింగి జన్మంబు ధన్యంబగునని తలంచి, యీ సూర్యవంశజులకు బురోహితుఁడనై మెలంగితిని. నేనీ పదంబధిష్టించినందులకు శ్రీరాముని జన్మంబునం జేసి, నాకోరిక నెఱవేరినది. మూఢుండవై నాపురోహిత పదంబును దూషించితివి. నీవు సహస్రవేల వర్షంబులు మహాఘోరమైన తపం బాచరించినను దీనిఁ బడయఁజాలవు. ఇంకమన యిరువురితపముయొక్క తారతమ్యంబులు నిష్పాదించ్చుటనున్న మునులకుఁ దెలిసియేయున్నవి: అనవసరముగా వాగ్వాదంబునకు విజృంభింపక కోపముఁ దిగమ్రింగుకొనుము.

విశ్వా—(కోపముతో) వసిష్ఠా! నోరుమూయుము. హిమశైలంబున వాయుభక్షుఁడనై పరమేశ్వరునిగూర్చి యొనర్చిన నాతపోసామర్థ్యము నీకుఁ దెలియదా? భవత్సుతులను నూర్వురనునుక్కడగించినప్పుడైనను నీకుఁ దెలిసియుండెనా! నీపురోహితపదంబును నీవే వెల్లడించుకొనుచుంటివి. నీపదంబునకై తపం బాచరించుటా రెవ్వరును నిచ్చుటలేరు. పదివేలసంవత్సరంబులకును నది నీకే యుండవలయును పరమేశ్వరుడు దానిని మాకుఁ గూర్పకుండుఁగాక.

3. అనుబంధము.

హరి—(విశ్వామిత్రునిజూచి) మిత్రమా! విశ్వామిత్రా! వైరా

గ్యములేని యోగము వ్యర్థమైపోవునను సంగతి నీకుఁ దెలిసి యేయున్నది. పరమేశ్వరునిఁగూర్చి ఘోరమైనతపముఁ గావించి సృష్టికిఁ బ్రతిసృష్టిఁగావించి మించిననీకింత కోపము తగదు. ఇందెవ్వరు ముందుఁబూజింపఁబడిన నేమి? ముందుఁ పూజింపఁబడిన వారికి వచ్చిన యెక్కువ మర్యాద యేమున్నది?

విశ్వా—ఓహోహో; నాకుఁగోపము తగదని నీవా చెప్పుచుంటివి? పాపము! కోపమన్న నీవేమియు నెఱుంగవు. కోపంబంతయు నొక్కచోట ముద్దఁగాఁజేసి, నీయందుంచి యవ్విరించి నిన్ను సృష్టించినాఁడన్నసంగతి లోకవిదితమే. అట్టి నీవా నాకుబుద్ధిఁగఱపుచుంటివి? చాలుఁజాలు! ఇంక నూరకొనుము.

అత్రి—(దుర్వాసునిజూచి) వత్సా! కోపమే పరిధానముగాఁగల యీతనితో మనకేల?

యయా—(మునులంజూచి) మునికుంజరులారా! నాకొఱకు మీలోమీరేల వాక్కలహంబును బెంచుకొనెదరు. (విశ్వామిత్రునిజూచి) మహానుభావా! గాధినందనా! నీకోపకారణము నాకుఁదెలియవచ్చినది. నావలన నొక్కింతయు దోషంబు లేదు. నేను జేసినదిసరియైనదేయని నేను భావించుచున్నాను.

నార—(తనలో)కలహంబుపెద్దదైనంగాని నాకడుపునిండినట్లుండదు

విశ్వా—(యయాతింజూచి) ఓహోరీ! సూర్యవంశబడబానలా! చేసినదోషంబు సరియైనదేయని యొదిరించి పలుకసాహసించెదవా! మండుచున్న క్రోధాగ్నిని మఱింతప్రజ్వరిల్ల జేయుచుంటివిగదా?

యయా—తాపసోత్తమా! నీవిట్లకారణంబుగ నాగ్రహించుచున్నచో నేనేమని చెప్పఁగలను?

సీ॥ తలఁపుసందుల్కఁ బెద్ద ♦ తపసులందఱిలోన
శిష్టగుణుండౌ వ ♦ సిష్ఠుఁడుండ
అజుచేత సప్తాబ్ధు ♦ లమరంగఁ జేసిన
ఘనతపశ్శాలి య ♦ గస్త్యుఁడుండ
మహాశుమూర్తులఁదన ♦ పుత్త్రులుగాఁగొన్న
యలఘుతపోనిధి ♦ యత్రియుండ
ముక్కంటియవతార ♦ మునుదాల్చి పుడమిపై
రాజిల్లినట్టి దు ♦ ర్వాసుఁడుండ
తే॥ గీ॥ వీరినందఱ విడనాడి ♦ వెఱ్ఱినగుచు
నిన్ను నేరీతిఁ బూజింతు ♦ నెమ్మిఁజెపుమ
కోపమేటికిఁ బూనంగఁ ♦ గుశికపుత్త్రి
శాంతమును బూను మిప్పుడైన ♦ స్వాంతమందు

నార—రాజా! కుండబద్దలుకొట్టినట్లు చెప్పితివి. (విశ్వామిత్రుని జూచి) విశ్వామిత్రా! వింటివా?

వసి—(తనలో) పానకములోఁ బుడకవలె నీనారదుండూరకొనఁడు గదా!

విశ్వా—(యయాతింజూచి) ఓరీ! వాచాటా! ఏమనిరా ప్రేలితివి? సృష్టికిఁబ్రతిసృష్టిఁగావించిన యపరబ్రహ్మనను సంగతి నీకుఁదెలియదా? ఈవసిష్ఠకుమారశతంబును నంతకుని ప్రోలికంపిన వాఁడనని యెఱుంగవా! బ్రహ్మఋషినన్న సంగతి మఱచితివా? మహాతపోసమాసాదిత సకలాస్త్రసంపన్నుఁడనని వీక్షింపవా? ఔరా! ధనగర్వంబునఁ గన్నును మిన్నును గానకయుంటివా?

యయా—మహానుభావా! నీతపోసామర్థ్యంబును, నీవపరబ్రహ్మవన్న సంగతియు నాకుఁదెలియును. నీవుసుక్షత్రియవంశ ప్రావిర్భ

తుండ వేయుగుటం జేసి, నాయందెక్కువ యాదర భావంబును జూపుదువని తలంచితివిగాని యిట్లు సేయుదువని తలంప లేదు. వసిష్ఠునిం బూజించినందులకు నీవలుగ నేల? అన్నిటియందున బ్రహ్మతేజంబధికంబుగదా. బ్రాహ్మణులేకదా మునుముందుం బూజింపంబడవలయును. వెనుక నీకును వసిష్ఠునకును బోరాటంబుగలిగినప్పుడేమయినది? బ్రహ్మతేజంబుముందు నీవాగలేక పోయితివిగదా! నీవు తపోవృత్తిం బ్రవేశించుట కీవసిష్ఠుండేకదా కారణము. ఆకారణంబున బ్రథమంబున నీతనినిబూజించితిని. నాయందు గృపాంతరంగుడవై శాంతుండవు దాల్చి నేనొసంగు నర్ఘ్యపాద్యంబుల గైకొనుము.

4 అనుబంధము.

విశ్వా—(కోపముతో) ఛీ! దురాత్మా! నీయర్ఘ్యపాద్యంబులు నాకక్కర లేదు. నీవు యాగముం జేసినను జేయకయున్నను నెవ్వరికిం గావలయును? నాతపోమహిమయు, నాతేజంబును నీవు కొలందిదినంబులలోనే కనుగొందువుగాక.

(నిష్క్రమించును.)

యయా—(తనలో) అక్కటా! ఏమిసేయుదును. ఈవిశ్వామిత్రుండకారణంబుగ నలిగి వెళ్ళిపోయెనే (మునులంజూచి) మహామునీంద్రములారా! కంటిరిగదా? అతండలిగి యేమొనర్చునో ఇందులకేమి సేయుదును. నాబుద్ధిపూర్వకముగ నీతని నవమానింపవలయునని నేనీకార్యమునుం జేసియుండ లేదు.

వసి—రాజేంద్రా! ఈతని కెప్పుడును గోపమే ప్రధానము. దీనికై నీవు విచారింపకుము. పరమేశ్వరుండు సమస్తంబును నరయుచున్నాడు. చింతింపక యాగంబాచరించుటకు యత్నము నలుపుము. మాకనుష్ఠానకాలమైనది. ఇక మేమేగెదము. (ము

నులంజూచి) మిత్రులారా! రండు.

(మునులందఱును నిష్క్రమింతురు)

యయా—మంత్రివర్యా! తానొకటితలంప దైవమింకొకటి సేయున నుపలుకు సత్యమయ్యెను.

విశా—రాజేంద్రా! దీనింగూర్చి నీవు చింతింపకుము. అఖిలలోకసం రక్షకుండగు భగవంతుండు నిన్నురక్షింపడా!

(తెఱలో కోలాహలము)

యయా—మంత్రీ! ఆకోలహలమేదియో కనుంగొనిరమ్ము.

విశా—(నిష్క్రమించి వెంటనేప్రవేశించి) దేవా! మృగబాధ యె క్కుడుగనున్నదని పుళిందులు మొఱ్ఱపెట్టుకొనవచ్చినారు.

యయా—ఈసమయంబున నిదికూడందటస్థమయ్యెనా! సరియేయా గశాలలు నిర్మించుటకుందగిన ప్రదేశము నరయవలయును గ దా? ఆసమయంబున దుష్టజంతు సంహారముం గావింపవచ్చు ను మనము రేపే బయలుదేరి పోవుదము. నీవేశి పౌరుల తో రేపుమేము వేటకువత్తుమని చెప్పిపంపివేయుము. నేనం తఃపురంబులోనికేగెదను.

విశా—చిత్తము. (ఇరువురును జెరియొకప్రక్కను నిష్క్రమింతురు)

రంగము—అరణ్యము.

[ప్రవేశము—సుశర్మ.]

౫. అనుబంధము.

సుశ—(తనలో) రామ! రామ!! ఈముళ్ళకంచెలలోంబడి నడవలే క నాప్రాణంబులు పోవుచున్నవి. ఇంటియొద్దంగూర్చుని హా యిగాం గడుపార భుజింపక, వేటవేడుకంజూడ నరుదెంచితిం

నేల? అయ్యో! నర్మసఖుండనియైనను దలంపక యారాజు సింగంబును దఱుముచుఁ బరుగెత్తినాడు. అక్కటా! ఒంటినైతిని. ఎటుబోవుటకును దారి గానుపింపకున్నది. (దిక్కులు పరికించుచు బిగ్గరగా) ఓ యయాతిమహారాజా! ఓయయాతిమహారాజా! ఓయయాతిమహారాజా! (అని కేకలు వేయుచున్నాడు.)

[యయాతి ప్రవేశించును.]

యయా—(సుశర్మను వీక్షించి) మిత్రమా! ఏమిది? అరణ్యమంతయు బ్రతిధ్వనులిచ్చునట్లు కేకలు వేయుచుంటివే!

సుశ—రాజా! మంచిపనిఁ జేసితివి. ఏమోయనుకొంటిని. అరణ్యంబున నన్నొంటిగా విడిచిపోయితివా! నాకుదిక్కెవ్వరుంటిరని తలంచితివి?

యయా—సఖుఁడా! ఇంతలోనే నీకుభయమా! నిన్నువిడనాడి యొక్కఘడియకాలమైనను గాలేదే.

తే॥ గీ॥ భీకరపుఁ గేక బెట్టుచు ♦ మీఁదదుమికి
నొంచి, వచ్చినమృగరాజు ♦ నంచితముగ
నేలఁబడవేయఁగా నింత ♦ కాలమయ్యె
తప్పమన్నింపుమా నన్ను ♦ దయనుబూని.

సుశ—ఆసింహముసంగతిఁ జెప్పఁగనే నాయొడలు కంపమెత్తుచున్నది ఇంతకును దానినిఁజంపివచ్చితివా? లేదా?

యయా—నీవు భయమందనవసరములేదు. దానింజంపియే వచ్చితిని. అదియుంగాక మార్గమధ్యంబున మఱియొక వ్యాఘ్రంబెదురైనది. దానింగూడ సింహంబుచెంతకుఁ బంపితిని. ఆ వ్యాఘ్రంబుసంగతిఁ దలంచినచో నాకుఁగూడ భయంబు జనించుచున్నది.

క. దాని బలంబును రోషము
దాని విరోధికిని లేదు ♦ తథ్యము సుమ్మా
దానిని సింగముగ నజుఁడు
మానక పుట్టించి వెలయ ♦ మటచె సహితుఁడా.

సుశ—ఓరాజా; నాకుభయమగుచున్నది. ఆవ్యాఘ్రంబు మరల రాదుగదా?

యయా—ఎంత వెఱ్ఱివాఁడవు. చచ్చినవారు మరలబ్రతికివత్తురా!

సుశ—బ్రతికినవారు చచ్చినప్పుడు చచ్చినవారేల బ్రతుకరు!

యయా—అట్టిది నీవెప్పుడయినాఁ జూచితివా?

సుశ—చూడకేమి! స్వవిషయంబునందే చూచితిని. కొన్నివత్సరంబులక్రిందట నేను కాశీయాత్ర సేవింపఁదలంచి గృహంబు వెడలి బయలుదేరి యాయాతీర్థంబులఁదిరిగి మరల గృహంబునకు వచ్చుచు మార్గమధ్యంబున మామగారింటికేగితిని. నారాక నెఱింగిన నామిత్రుఁడొక్కఁడెదురుగవచ్చి నన్నుజూచి "మిత్రమా! సమయంబునకు వచ్చితివి నీభార్యనిభవముండయైనది కేశఖండనము నేఁడు జరుపఁబడు" నని చెప్పెను. ఆమాటలువిని నేను గొల్లునఁనేడ్చుచు నింటికేగితిని. నాయేడ్పుజూచి యింటిలోనివారందఱును నేడ్వసాగిరి. అప్పుడిరుగుపొరుగువారందఱును వచ్చి నన్నుఁజూచి యేడ్పునకుఁ గారణం బడుగఁగా నేను "నాభార్య విధవయైన' దని నామిత్రుఁడు చెప్పినాఁడు. కావున నేడ్చుచుంటి" నని పలికితిని. అప్పుడె వారందఱును నన్నుఁజూచి పెద్దపెట్టుననవ్వి నీవుబ్రతికియుండగా నీభార్యకు వైధవ్యమెట్లువచ్చునని పలికిరికాని నేనూరకొనకుండుటచేత నీవుచచ్చి మరల బ్రతికితివిగావున నీభార్యకు వైధవ్యము లేదనిపలికి యోదార్చిరి.

యయా——(నవ్వుచు) నీ తెలివి యట్లున్నది మిత్రమా! నీచరిత్రమంతయు నవ్వుఁబుట్టించునుగదా!

సుశ——రాజా! చెప్పఁదలంచినచో నింకను ననేకములయిన సంగతులున్నవి. నాకు మిగుల నాకలియగుచున్నది. ఇంతవఱకును నీవరణ్యంబున నుండువన్న సంగతిఁ దెలిసియున్నచో నిన్నిగారెలయినను మూటఁగట్టుకొని తెచ్చియుందును. ఇంకనైనను బురంబునకు మరలుదమా?

యయా——మిత్రమా! వేటయందు మిగుల నలసియుంటిమి గావున నావటవిటపిక్రింద నొక్కింతకాలము విశ్రమించిపోవుదము.

సుశ——ఏమోయి! రాజా! ఇంకను నన్నుఁ జంపదలంచుచుంటివా! సంధ్యాసమయంబైనచో నేమ్రుక్కడిమెకంబయినను గుటుక్కున మ్రింగివేయునేమో యని భయము గలుగుచున్నది.

యయా——నాయండనుండఁగా నీకట్టిభయంబుండదు. ఇచ్చోట యాగశాలలు నిర్మించుటకై దుష్టమృగంబులను సంహరించితిమి. ఇంకను నీయరణ్యంబున దుష్టసత్వంబులున్నవనియే తలంచుచుంటివా? రమ్ము ఆవృక్షముక్రింద కేగుదము రమ్ము.

(వృక్షముక్రింది కేగుచున్నారు.)

సుశ——రాజా! చిరకాలంబునుండి నీయాస్థానంబుఁ గనిపెట్టుకొని యున్నవాఁడను. అందులో భూసురుండను నీవు చేయుయాగంబున నన్నెట్లు సత్కరించెదవో.

యయా——ఇదియంతయు నీది కాదా!

సుశ——ఎగవేయుటకు మంచిమాట చెప్పుచుంటివే? పోనిమ్ము. ఏమున్న నేమి! లేకున్ననేమి! నేను భోజనప్రియుండనుగదా! యాగసమయంబున నాకు భోజనంబున కిబ్బందియుండదు. భోజనమాచరించినతరువాత, కావలసిన బూరెలు, గారెలు, చెం

బులోవేసికొనిపోయి యింటియొద్ద హాయిగా భక్షించెదను.

యయా—నీయిచ్చవచ్చినట్లే సేయుము.

సుశ—దీనికేమిగాని రాజా! నాకొకదానికై సందియము గలుగు చున్నది. మొన్న విశ్వామిత్రుడు నీపైని నలిగిపోయెనని చె ప్పితివే. అతడు నీయెడల నేమియు హానిచేయడుగదా!

యయా—సఖుడా! బుద్ధిపూర్వకముగా నతని నవమానింపనప్పుడు మనకుఁ గీడుసేయుటకుఁ బరమేశ్వరుండాతని కెట్లుబుద్ధిపుట్టిం చును. ఆతాపసపుంగవుఁడు కోపస్వభావుండైనను నిరంతర కరుణామయుండుసుమా.

(అప్పుడొకలేడి వచ్చును.)

సుశ—(లేడినిజూచి) భూపాలా! అరణ్యంబుననున్న దుష్టసత్వంబు లనన్నింటిని వధించితినని పలికితివే. అదిగో లేడిచూడుము! ఇది నామీదకు దూఁకును గాఁబోలు.

యయా— లేడి క్రూరజంతువుగాదు. ఇదియెవ్వరికిని నేయపాయం బును జేయదు, (అదిజూచి) ఆహా! ఏమి దీనిచందము.

తే॥ గీ॥ తారకాధీశు నమమను ♦ దనరియుండు
హరిణమీరీతిఁ బుడమి వి ♦ హారమునకు
వచ్చెనా! యనునట్లు నా ♦ భావమునకు
నచ్చెరువు బుట్టుచున్నది ♦ యనుఁగుసఖుఁడ!

అటుజూడుము.

తే॥ గీ॥ తొంగితొంగిచూచుచు గడు ♦ వంగి వంగి
పచ్చికను నములుచు వడిఁ ♦ బరుగులిడుచు
• రంగు లీనుచునున్న ఈ ♦ కురంగరాజ
మదిగొ! మోదంబుగల్గించె ♦ మదికినిపుడు.

మిత్రమా! ఈహరిణంబును బట్టుకొనిపోయి నాకుమారున కొసంగె

దంగాక. బాణమిటు లెమ్ము

సుశ—మహారాజా! బాణంబును సంధించి విడిచినచో నియ్యది నే లపైఁగూలదా?

యయా—దీనిపాదంబునకుఁ దగులురీతిని శరంబువిడిచెదను. చేతఁబట్టుకొనుట కియ్యది దొరకదుగదా.

సుశ—రాజా! లేనిపోనిశ్రమమేల? ఇది యేమాయామృగమో! దీనిఁబట్టుకొనుటవలన మన కేకీడుమూడునో. ఆలోచింపుము.

యయా—మిత్రమా! నీకన్నిటికిని భయమే. (బాణమును సంధించి యాశ్చర్యములో) నీవన్నట్లిది మాయామృగంబువలెనే యున్నది.

తే॥ గీ॥ ఇప్పుడీక్షించితిమికాదె ♦ హేమహారిణ
మింతలోమాటెఁబులికాఁగ ♦ వింతదోచె
చూడుమల్లదే మనపైనఁ ♦ జూపువేసె
నేమిసేయుద మిప్పట్ల ♦ నెంచిచెపుము.

(భయములో) ఓరాజా! నన్నురక్షింపుము. రక్షింపుము. నాయొడలు గంపమెత్తుచున్నది. అయ్యో! లేడివ్యాఘ్రమైనది. కాదు. లేడి యిదివఱకే పాఱిపోయినది. ఇదిమఱియొక వ్యాఘ్రము కాకున్నచో లేడి పులి యెట్లగును? సత్వరమ్ముగ బాణంబును బ్రయోగించి దీనితల నూడఁదీయుము.

యయా—(బాణంబును సంధించి) కొట్టుమందువా?

సుశ—ఇంకను గొట్టుమందువాయని యడుగుచుంటివా? నేను బ్రతుకవలెనని నీకిష్టములేదా? నాపిల్లలకు నేనొక్కఁడనే తండ్రిని. నాభార్యకు నేనొక్కఁడనే భర్తను. నన్ను గాపాడవయ్యా! బుద్ధిమాలి నేఁడు నీతో నరుఁదెంచితిని. ఇంక నెప్పుడునురాను. ఇప్పటికి రక్షింపుము! రక్షింపుము!! (భయ

మును నటించును.)

యయా—(బాణంబును విడుచును.)

(తెరలో)

(ఔరా! ఎవ్వడవురా నీవు? విశ్వామిత్రాశ్రమహరిణంబును గూల్చితివి. కానిమ్ము! కానిమ్ము!! ఈసంగతి మాగురుండగు విశ్వామిత్రున కెఱింగించెద.)

(ఇరువురును నిశ్చేష్టితులై యాలించుచున్నారు.)

యయా—హా! ఎంతకార్యము చేసితిని!

సుశ—(తనలో) కొంపమునిగినది. (ప్రకాశముగా) రాజా! తొందరపడితివిగదా!

యయా—మిత్రమా! తానొకటితలంప దైవమింకొకటి సేయునను నుడువు సత్యమయ్యెనుగదా? ఆభగవంతుడెట్లు చేసినాడో కంటివా

తే॥ గీ॥ హరిణమును మనముంతర ♦ నలర జేసి
యింతలో వ్యాఘ్రముగమార్చి ♦ వింతఁగొలిపి
శరము కరమునుండియు వడిఁ ♦ జాఱఁజేసి
యక్కటా! ముంచె, నాకొంప ♦ ననుగుసఖుఁడ.

విశ్వామిత్రుని యాగ్రహంబునకుఁ బాత్రుడనైతినిగదా! మొన్న సకలమునీంద్రసముఖంబున నవమానించితినని, యాకారణంబుగ నలిగినయాతనికి మఱింతయాగ్రహమువచ్చునట్లు జేసితిని.

ఉ. ఆతడు మానసంబునను ♦ నంచితకోపముఁబూని చూచినన్
భూతలమంతయున్ వడఁకు; ♦ భూతగణాధిపుడై నరుద్రుడున్
శీతమయూఖుడున్ ద్యుమణిఁచిత్తములన్ భయమందుచుంద్రు పృథ్వీతలనాథులెంత? ముని ♦ భీకరకోప మహాబ్ధి దాటగన్,

తే॥ గీ॥ ఏమిసేయుదు నింక నా ♦ కేది తెరవు

ఎవ్వరిని వేడికొందును ♦ నెవరు బ్రోతు
రేవిధంబున నాతాప ♦ నేంద్రుకోప
వహ్నిఁ జల్లార్పగలవాఁడ ♦ భవ్యసఖుఁడ!

సుశర్మా! వేటకరుఁదెంచి యిట్లయితిని. ఆశ్రమహారిణంబును గూల్చితినని శిష్యునిచేవిని దండతాడిత మహాహారగంబుకరణి మండిపడుచు నాతడిట్లువచ్చును. కావున నాతండు మనకడకు రాకమునుపే మనమే యతనిసన్నిధికేగి, పాదంబులపైఁబడి రక్షింపుమని వేడుకొనుటయే తగిన పనియని తోఁచుచున్నది.

సుశ—రాజా! నీవూరక చింతింపకుము. అడవియందు ముక్కుమూసికొని తపంబాచరించుకొను మునీంద్రులకు రాజులపైఁ గోపమేలయుండును? అదియుంగాక నీవీకార్యము తెలిసి చేసినది కాదుగదా! (తెరలో)

తే॥ గీ॥ గాధినందను ఘనతపః ♦ కలితశక్తి
కన్నుఁగానక యెవ్వఁడ ♦ ఖండమదముఁ
బూని పెంపుడు లేడినిఁ ♦ బుడమిఁ నేసె
వాని యంతంబు నికఁజూచు ♦ వాఁడ నిపుడె.

యయా—(భయముతో) మిత్రమా వింటివా! ఈపలుకులు

తే॥ గీ॥ హరిణ మీరీతి నాచేత ♦ నవనిపైన
గూల్పఁబడెనంచు నాలించి ♦ కోపమూని
యేగుదెంచుచున్నాఁడు మా ♦ నీంద్రుఁడదుగొ
యేమిఁసేయుదు నింక నా ♦ కేది తెరువు.

(దిక్కులు పరికించి)

సీ. అమితమౌ క్రోధాగ్ని ♦ యవతరించినరీతి
కన్నుల నిప్పులు ♦ గడలుకొనఁగ

అలోకించితివా? మొన్న నిఖిలమునీంద్ర సముఖంబున నన్నవ
మానించినందులకే నాహృదయంబున రవులుకొనుచున్న
క్రోధాగ్నిని మఱింత ప్రజ్వరిల్లఁ జేసితివి. ఆవసిష్టుని తేజంబె
క్కుడో, నా తేజంబెక్కుడో, ఇప్పుడు చూచెదవుగాక.

మ॥ అవమానించితివీవు మొన్న సభలో ♦ నద్దాని సైరింపఁగా
నవనీశున్ వధించినావు, మృగము ♦ ద్యద్బాణముల్ వేసి, యా
శివుఁడైనన్ నను శాంతమానసునిగాఁ ♦ జేయంగ శక్తుండె, యో
యవనీపాలక చూచితీ రెదను, నీ ♦ యంతంబు భూమీస్థలిన్.

(నిష్క్రమించును)

7 అనుబంధము

యయా—అహో! మునివర్యుఁడు రోషకషాయితాత్ముఁడై నాప్రార్థ
నమంగీకరింపక యరగినాఁడు. ఇప్పుడు నేనేమి సేయుదును.
(సుశర్మనుజూచి) మిత్రమా! చూచితివిగదా? ఈమునివరుం
డు నామాటవినక యేగినాడు. నిష్కారణంబుగ నీతని కో
పాగ్నికిఁ బాలుపడితినిగదా!

సుశ—రాజా! ఈతడుఁ నీకేమియు శాపమీయక యేగినందులకు
సంతసింపుము.

యయా—వెఱ్ఱివాడా! శాపమీయవలయునా నన్నింక నెన్ని బాధ
లు బెట్టునో!

తే॥ గీ॥ అంతమును జూచితీఱుడు ♦ నంచుబలికి
కోపమునఁ జేగె, నాముని ♦ కుంజరుండు
నింక నెయ్యది సేయంగ ♦ నెంచినాఁడొ
యెవరిఁ జేరుదు, నింక నా ♦ కెవరుదిక్కు.

సుశ—రాజా! ఈయరణ్యరోదన మెందుకు. పురంబునకేగి కర్త
వ్యము విచారించుకొందము. (ఇరువురును నిష్క్రమింతురు)

శ్రీ

హనుమద్రామ సంగ్రామము.

ద్వితీయాంకము.

[సాకేతపురము:—రామునిమందిరంబున
రాముడును—విశ్వామిత్రుడును ప్రవేశము.]

రామ:—మునీంద్రా!

తే॥ గీ॥ పావనంబయ్యె నాదగు ♦ మందిరంబు
చింతలన్నియుఁ బా తి ♦ స్వాంతమందు
జన్మమా! ధన్యమయ్యెను ♦ సంయమీంద్ర
బ్రహ్మఋషివైన భవదీయ ♦ రాకకతన.

దేవా! భవదీయపుణ్య పాదరజము సోకుట కీపురంబెట్టిబాగ్యంబును జేసి యుండెనోకదా! (ఇంమకయూరకుండి)

మ. వరశిష్యుల్ వినయంబుఁజూపుచును సే ♦ వల్ మీకుగావింతురే
గరిమఁ గోవులు దుగ్ధమిచ్చునుగదా ♦ కామ్యంబులీడేఱునే
ధర దేవార్చనకై సతంబు తరుబృం ♦ దంబెల్లఁ బుష్పించునే
పరమామోదముతోడ జెప్పఁగ, నినున్ ♦ బ్రార్థింతు మౌనీశ్వరా.

విశ్వా—రఘునందనా!

తే॥ గీ॥ విష్ణునకు బ్రతిరూపమై ♦ వెలసియుండి
ధర్మమార్గంబుఁ దప్పక ♦ ధరణిజనుల
బాలనము సేయుచున్నావు ♦ మహితకృపను
మాకుఁగలుఁగునే, కొ ♦ అతలు మానవేంద్ర!

రాము—మునీంద్రా! నీవు నాయందున్న ప్రేమచే నట్లువచించెదవు. నీకృపకర్హుండనేకాని స్తుతికర్హుండఁగానని విన్నవించుకొను చున్నాఁడ. (ఇంచుకయూరకుండి) మహాత్మా! ఏదియోగొ ప్పకారణం బుండినఁగాని భవదీయపాదారవింద సందర్శనం బు నాకొనంగవు.

తే॥ గీ॥ దైత్యభయమింత లేకుండ ♦ తపముసాగు
చున్నదికదా! వచింపు శు ♦ శ్లోకచరిత!

విశ్వా—దానవానీకమును గూల్చి ♦ తాపసులను
గాచియున్నావు, కాదొకో ♦ కౌసలేయ.

మ॥ దశదిగ్భాగములన్ బ్రతాపమహిమల్ ♦ దట్టంబుగానిండ; న
ద్దశకంఠున్ సమరాంగణంబున మహా ♦ ధైర్యంబునందాఁకి క
ర్కశభల్లంబుల సంహరించి, మునులన్ ♦ గాపాడి, చెల్వొంది, స
ద్యశముఁన్ గొంటివి, దేవతానికర మాం ♦ హ్లాదింప రామాధిపా.

రాఘవేంద్రా! ధరాభారము వాపఁదలంచి యుద్ధాత్రిపైఁ జెన్నొంది సకలదానవులను సంహరించి యుండఁగా నింకను మునులకు దానవ భయముండునా?

రాము—తాపసోత్తమా! నీరాకకు గారణం బెఱిగింపఁగోరెదను. ఈ సేవకుం డెట్టియభీష్టమునైనను దీర్చుటకు సంసిద్ధుఁడై యున్నాఁడని నమ్ముము:

విశ్వా—(తనలో) ఈవాగ్దానమే నాకుఁగావలసినది. నాకాయయా తి నృపుడుచేసిన పరాభవంబునకుఁ బ్రతీకార మాతని నితని చేతఁ జంపించుటయే. ఎట్లేని యుకార్యంబున కీతనిని సమ్మ తింపఁజేయవలయును. (ప్రకాశముగ) రామా! నాకార్యం బెట్టిదైనను జేయుటకు సంసిద్ధుడవై యుంటివా?

రాము—మునీంద్రా! సందియమేల?

తే॥ గీ॥ పసితనంబున శరవిద్య ♦ మాహితకృపను
నొసఁగి హరువిల్లువిఱిపించ ♦ యుర్విసుతను
బెండ్లిగావించితివి నాకు ♦ బృథ్వియందు
నీయనుజ్ఞ దాటుదునె? ముని ♦ సేంద్రచంద్ర.

విశ్వా—ముందఱ్ల్లెవచియింతురుగాని కార్యముఁ జేయవలసి వచ్చిన
పట్టుకు వెనుకంజ వేయుదువేమోయని సందియంబగుచున్నది.

రామ—దేవా! నీనుడులన్నియు గ్రొత్తగనున్నవి. నన్నన్యథా భా
వించుచున్నందులకు నాకాశ్చర్యము గలుగుఁచున్నది. నీవ
ట్టునఁగాని మరియెవ్వరిపట్టునఁగాని యిక్ష్వాకువంశజు లన్నృతం
బాడి యుండిరా!

తే. గీ. సత్య మారసివేఁకదా ♦ జనకుఁడపుడు
యాగరక్షణంబునకునై ♦ యంపెమమ్ము
నీదువెంటను; నెఱుఁగవే? ♦ నేఁడు క్రొత్త
వానిగతినన్ను నీరీతిఁ ♦ బలుకనగునె?

మ॥ ఘనసామ్రాజ్యరమాసతీమణి తమున్ ♦ గాదంచుఁబల్ రోసినన్
జనముల్ దూఱిన; నాలుబిడ్డలును ♦ దైన్యంబందినన్; శాత్రవుల్
ఘనమౌప్రాణముఁదీతుమంచుభయముల్గల్పింతురుగాఁ కెప్పుడున్
అన్నృతంబాడగ నెంచరెప్డు, రవివం ♦ శాబ్ధిప్రభూత ప్రభుల్.

ఇంక నీవు నాయందు సందియంబును విడనాడి నీయభీష్టం బెట్టిది
యో తెలుపుము.

విశ్వా—నాయభీష్టంబును దెలిపిన పిమ్మటఁ జేయఁజాలనని చెప్పఁ
గూడదుసుమా!

రాము—(తనలో) ఏమి! ఈమునీశ్వరుం డెన్నడును లేనివిధంబున
నిట్టు పలుకుచున్నాడు. ఎట్టిబెట్టిదంపుగోరిక గోరునోకదా?
ఏమైననేమి! ఎట్టియభీష్టంబైనను దీర్చెదనని వాగ్దానమొసంగి

యుంటినిగదా. (ప్రకాశముగా) మునీంద్రా! మీకీశంక యేల?

తే॥ గీ॥ ఈశరీరంబు నిమ్మన్న ♦ నిచ్చువాఁడఁ
దక్కనవి చెప్పనేటికిఁ ♦ దాపసేంద్ర!
సందియంబును వీడుచు ♦ డెందమందు
వేగఁదెల్పుమా! నీదు న ♦ భీష్టమేమొ.

విశ్వా—(తనలో) ఇంక నేను సందియ మందనేల? నాయభీష్టంబును దెల్పెదఁగాక. (ప్రకాశముగా)

తే॥ గీ॥ భవ్యసభలోన నవమాన ♦ పఱచెనన్ను
గర్వచిత్తుఁడై యెవ్వఁడు ♦ క్ష్మాతలేంద్రుఁ
డొక్కఁడాహీను నీవింక ♦ నుర్విఁగూల్చి
సంతసంబును గొల్పునా ♦ స్వాంతమునకు.

రాము—(తనలో) కోపహృదయుండగు నిమ్మునీంద్రు డెట్టియభీష్టంబుఁగోరుచున్నాడు? అక్కటా! ఈతనికోపాగ్నికిఁ బాల్పడిన యారాజెవ్వఁడొకదా! ఇందులకే కాఁబోలుతఁడు మొదట నెట్టి కార్యమునైనను దప్పక చేయుదునని వాగ్దానంబును గ్రహించినాఁడు. (ప్రకాశముగా) మహానుభావా! నీకాగ్రహంబుగలిగించిన యాభూపతి యెవ్వరో తెలియఁగోరెదను.

విశ్వా—నీకు దెలియని విశేషమేమున్నది. సూర్యవంశజుండగు యయాతి.

రాము—(తనలో) ఇంకను నేనెవ్వరోయని తలంచుచుంటిని. అన్నా! మాకుబరమబంధుఁడగు యయాతియేనా! అతఁడీతని యెడల నేమికీడుగావించెనోకదా? (ప్రకాశముగా) మునీంద్రా!

తే॥ గీ॥ సత్యమెప్పుడు తప్పక ♦ క్ష్మాతలంబుఁ
బాలనముసేయుచువాఁడంచు ♦ భవ్యమతులు
పెక్కుమారలు చెప్పగా ♦ వింటి; నాయ

యాతి నీ కేమి గావించె ♦ హాని చెపుమ.

విశ్వా — రామా! నీవల్లెవినియుండువు. అతఁడొక యశ్వమేధయాగంబును జేయసమకట్టి మునివర్యుల నందఱిని దద్విధానంబు దెలియఁగోరి రావించెను.

రాము — తాపసోత్తములను రావించుట మంచిదియే కదా! తరువాత?

విశ్వా — నేనును ననేకమునులును నచ్చోటికేగితిమి. మునులనందఱినిఁ జూపించు సమయంబున నన్నతినీచునిగఁ బరిగణించెను. అంతియేకాక నాయాశ్రమ హరిణంబునుగూల్చెను. దానం జేసి నేనాతని యంతంబు జూచితీరుదునని ప్రతిజ్ఞంగావించి యున్నాఁడ కావున నాప్రతిజ్ఞఁ బాలించుకర్తవు నీవని తలఁచి నీయొద్దకరుదెంచితిని.

రాము — మహానుభావా! నావిన్నపం బొక్కటి యాలకింపుము. ఆ యయాతి నిరంతరధర్మవర్తితాచారపారీణుండని చెప్పఁగా విని యుంటిని. ఆతనిహృదయంబు నిష్కళంకమైనది. సూర్యవంశప్రభూతులెప్పుడును నిట్టి యకార్యమును జేయుటకు సమ్మతింపరు. ఒకవేళ నాతఁడు పొరఁబాటునఁ జేసియుండవచ్చును. అందులకు మీరాతనిపై నలిగి యింతదారుణప్రతినఁ బూనుట యుక్తముగాదని చెప్ప సాహసించినందులకు మన్నింపుడు.

తే॥ గీ॥ నేనతనిఁ దెచ్చి నీదు స ♦ న్నిధిని బెట్టి
తప్పులెల్ల క్షమింపుమో ♦ తాపసేంద్ర
యంచు, నీపదంబులకు ప్రమో ♦ క్కించువాఁడ
ప్రతినవీడుము దయఁబూని ♦ భవ్యచరిత.

విశ్వా — (కోపముతో) ఏమీ! రామచంద్రా! నీయంతజ్ఞానము నాకు లేదనియా నాకేవియో నీతులుపదేశింప సాగితివి. చాలుఁ

జాలు! నిన్ను నాకు శ్రీసీతింగఅపుమని వేడికొనలేదే?

తే॥ గీ॥ సత్యసంధుండ వంచును ♦ జగములెల్ల
బేర్కొనుచునుంట యెఱింగియు ♦ వినియు నాదు
కోర్కె దీర్తువటంచును ♦ గోమరుమిగులఁ
జేరినాఁడను నిన్ను, సు ♦ శ్రీగుణాఢ్య

చం. మనుకులమందుఁ బుట్టి జన ♦ మాన్యచరిత్రుడవంచు, భూమిపై
వినుతికి నెక్కె; వాడగు న ♦ భీష్టము దీర్తునటంచుబల్కి; నె
మ్మనమున సంశయించి, పలు♦మాటలు బల్కఁగ నేల యిట్లు; నీ
వనినది సేయలేననుము ♦ దంచిత సంతసమంది యేగెదన్.

రాఘవా! ఏయభీష్టంబైనను దీర్తునని వాగ్దానంబు నొసంగి సంగతినం
తయు విని యిప్పుడిట్లు పల్కుదువా? పోనిమ్ము. వాగ్దానం బీ
య లేదనుము నాదానిని నేబోయెదను.

రాము—ఓమహాను బావా! నీవట్లు వచించిన నే నేమనఁగలను. అన్య
తంబాడుటకు నాచిత్తంబు సమ్మతించునా! ఈసంగతి నీవె
ఱుంగవా!

తే. గీ. అతఁడు మానూర్యవంశంబు ♦ నందుఁబుట్టి
బంధుఁడై యొప్పుచుంటఁజం ♦ పంగ నాకు
బుద్ధిపోదమిక యున్నది ♦ పూజ్యచరిత!
నన్ను రక్షింపు మిఁక నీవు ♦ న్యాయమరసి.

నిశ్చయంబుగా నీవన్యృతంబాడవన్న సంగతి నేనెఱుంగుదును. ఆతడు
నీయెడల దోసముజేసియే యుండును. అందులకు సందియాం
బావంతయు నుండదు

తే॥ గీ। ఎంతదోసంబుఁజేసిన ♦ నంతశిక్షఁ
జేయుటది న్యాయమగుఁగాని ♦ చిన్నతప్పు
జేయదానికిఁ గొండంత ♦ శిక్షనిడుట

ధర్మమూనంచుఁ దలఁచె దో • తాతసేంద్ర!
యీశాన్నృపుడొనరించిన యొగ్గునకు మరణదండన మందవలసినవాఁడు
గాదు. కావున నాయందు గృపాంతరంగుండవై మన్నింపుము

8. అనుబంధము.

విశ్వా—ఆహా! రామచంద్రా! సూర్యవంశ ప్రావిఖ్యాతులు నిరంత
ర సత్యవ్రతాచార పారీణులనుమాట యసత్యమయ్యెనుగ
దా? ఆయయాతిని వధింపఁజాలక భీతిల్లి యిట్లు పలుకుచుంటి
వో, లేక యసత్యముపలికి యశంబుఁగోల్పోవుట కిట్లుపలుకు
చుంటివో, తెలియకున్నది. కాకున్నచో నిచ్చిన వాగ్దత్తంబు
ననుసరింపక యుందువా? నాయందెంతయో భయభక్తులు
గల్గి వర్తించువాఁడవని తలంచితినిగాని యిట్లు నేను మో
సమందుదునని యెఱుంగనైతి. అవురా! కృతఘ్నా! నేను
జేసిన మహోపకారంబుల నన్నియు మఱచిపోతివి కదరా!
ప్రాజ్యరాజ్య మదాంధకారం మెట్టి కట్టిడి కార్యంబునైనను
జేయించును.

శా. బాలత్వంబున రాజసన్నిధి ధను • ర్భంగంబు గావింపఁగా
వాలాయంబున జేసి; జానకిని ను • ద్వాహంబుఁ జేయించి; భూ
పాలశ్రేణి మదంబునందగ ధనుః • పాండిత్యముం గూర్చి; న
న్నాలోకింపవొ, కాక నన్మఱచితో • యాశ్చర్యమయ్యెం నృపా!

ఎట్టి యభీష్టంబునైనను దప్పక శిరసావహించి తీర్చెదనని చెప్పుటచేత
నే నేను నారహస్యంబును వెల్లడించితిని అందులకు నీవేమి
యో పలుకఁబూనితివి. ఈయునవసరమైన సంభాషణంబుతో
నా కేమి పనియున్నది? నాయభీష్టంబునుతీర్చి శాశ్వతయశం
బు నందుము.

సీ॥ జనకుఁడౌ దశరథ ♦ క్ష్మాపాలి సత్కీర్తి
తప్పని నిలఁబెట్టఁ ♦ దలఁపుమయ్యా
జలజాప్తవంశజుల్ ♦ సత్యసంధులటన్న
లలితయశంబును ♦ నిలుపుమయ్యా
అవనిఁబరోప కా ♦ రార్థమిదం శరీ
రమను వాక్యంబు న ♦ రయఁగదయ్యా
వ్రాకిన సద్యశో ♦ వల్లిక దెగకుండ
మఱియుంక ప్రాకింప ♦ మఱువకయ్యా
తే॥ గీ॥ సత్యమే జయమని మాన ♦ సంబునందుఁ
దలచి; సజ్జనుల్ బొగడఁగా ♦ మెలఁగుమయ్య
నా యభీష్టము నికఁదీర్చి ♦ నాకుముదము
గల్గఁగాఁజేసి కీర్తిఁ బ్రా ♦ గాలుమయ్య.

మ. అనృతంబాడగ లేక కాదె జనకుం ♦ డంపించె, నిన్నడ్డు కా
ననభూమిన్ వసియింప; నీవు నదియున్ ♦ గాపాడఁగాఁగాదె, నిం
ద్రుని పుత్రుండగు వాలిఁగూల్చితివితో ♦ డ్తుండౌగ, సూర్యాత్మజుఁ
ఘనకిష్కింధకు రాజు జేయ మునిర ♦ క్షాదక్షదీక్షాకరా!

కావున సత్యంబునువీడి పాపంబుఁగట్టుకొనఁదలంపక నాయభీష్టంబు దీర్పుము.

రాము — (తనలో) ఏమిచేయుటకును దోచకున్నది. ఈమునివర్యుండు తాఁబూనినప్రతిన విడచువాఁడుకాఁడు. (ప్రకాశముగా)

తే। గీ॥ ఎన్నిచెప్పినఁగాని నా ♦ కెంతమైన
సమ్మతింపదు చిత్తంబు ♦ సద్గుణుండు
సతతధర్మవ్రతాచార ♦ సత్యశీలుఁ
డాయయాతి వధింపగా ♦ నమలచరిత!

నిరంతర కరుణామయుండవగు నీవు నన్ను రక్షింపుము. లేవేని యు

యాలిని మఱియొక విధంబున శిక్షింపుమని యాజ్ఞాపింపుము

విశ్వా—(కోపముతో) ఔరా! దుశ్శీలా! ఇట్లు సాహసించి చెప్పుట కు నీచిత్తమెట్లు సమ్మతించెనురా! నీకు శత్రుగుడుండనని యైనను నించుక తలంపక పోతివిగదరా! ఛీ! అసత్యశీలా! నీ ముఖంబుఁజూచినఁ బంచమహాపాతకంబులు సంభవించును.

చం. మనమునునింక నీవు నను ♦ మానముపీడి, మదీయకోరిక ఘనముగఁదీర్చి, మోదమునుఁగల్గఁగఁజేయుమునాకుఁ, గానిచో వినుమిదె తెల్పుచుంటి, నిఁకఁ బ్రాభ్వనిబంధులతోఁ,ధనంబుతోఁ దనయులతోఁ, నిన్నుగినిసి ♦ దగ్ధులుగా శపియింతురాఘవా.

రాము—(తనలో) ఈమునీశ్వరుండు నాయంతంబుఁ జూచితీరుటకే వచ్చినాఁడు. అక్కటా! ఇప్పుడేమి చేయుదును. ఈతనియ భీష్టముఁదీర్పకున్నచో నితఁడు చెప్పినదంతయుఁ జేసితీరును. అదియుంగాక నసత్యమునకుఁ బాల్పడినవాఁడనగుదును.

తే॥ గీ॥ రావణునితోడఁ బోరి సం ♦ గ్రామమందు
నేలగూలక; నేఁడిట్లు ♦ లీయయాతి
మానిపర్యాని నాజ్ఞ దు ♦ న్మాడిపైచి
పాపమును గట్టుకొందునే ♦ బ్రతికియుండి.

(ప్రకాశముగా) మునీంద్రా! ఆగ్రహముడుగుము. నిరంతర సత్యవ్రతాచార పారీణశౌరేయుఁడైన దశరథునకుఁ బ్రాదుర్భవించిన యీరాముండసత్యమును బల్కువాఁడని తలంపకుము. ఆ యయాతికిని నాకును నేసంబంధమైన వైరంబునులేదు. ఆకారణమున నేనతనింజంపి పాపము నెట్లుగట్టుకొందునా యనిడెందమున సందియముగలుగుచున్నది. కాని మఱియొండుకాదు

తే॥ గీ॥ కారణంబింత లేకుండ ♦ ధర్మాతలేంద్రు
నాయయాతిని రాముఁడు ♦ న్యాయమువిడి

ధరణిపైఁ గూల్చెననెడి నిం ♦ దాభరంబు
మోయుటది యెట్లు? చెప్పుమో ♦ పూజ్యచరిత!

విశ్వా—(తనలో) ఈతడు భీతినంది నాకార్యమును జేయనెంచకున్నాడు. (ప్రకాశముగా) రామా! ఇందు జననిందఁ బడవలసినదేమున్నది? నన్నుఁ బరాభవించుటచేత నీవిట్లు సేయవలసివచ్చినది. నాకుఁ గీడుచేసిన నీకుఁ జేసినట్లుగాదా? అది యట్లుండనిమ్ము. నీవు పాపము సంభవించునని భయమునందుచుంటివా! ఎంత వెఱ్ఱివాఁడవు.


తే. గీ. "రామ! శ్రీరామ!" యన్న మా ♦ త్రమునజనులు
పాపసముదయంబెల్లను ♦ బాయుచుందు
రట్టిచో పాపముల్ నిన్ను ♦ నంటఁగలవె
నిప్పులకుఁ జెదలంటునే! ♦ నీరజాక్ష!


నీవు సామాన్యనరుండవు గావు. కావున నింక సంశయము విడిచియ యాతివధోద్యోగభారము నీభుజస్కంధమునందు వహింపుము

రాము—మహాత్మా! ఆజ్ఞననుసరించెదఁగాక రండు. సంధ్యాసమయంబగుచున్నది.

9. అనుబంధము.

ఇది ద్వితీయాంకము.





హనుమద్రామసంగ్రామనాటకము

తృతీయాంకము.

రంగము [illegible]

(ధ్యాయాతి — విశ్వామిత్రుడు [illegible] ప్రవేశించుచున్నాడు)

యయా — మంత్రీ! విశారదా! [illegible] రక్షణకు ఉదకములు. అ

హా! [illegible] విశ్వామిత్రుండు [illegible] నలిగి రా

మునిచే [illegible] జంపు

మని వచియుంప నందుల [illegible] అహా!

[illegible] విశ్వామిత్రు

ని [illegible] గ్దానం

[illegible] నుండి

(విశ్వామిత్రుని నుద్దేశించి) ఓ విశ్వామిత్ర [illegible] కార

ణంబుగ నాపైనలిగి రామునిచే [illegible]

దీనం జేసి నీ [illegible] గలుగును? అహో! వైరాగ్యము

లేని నీ యోగిత్వం బేల? [illegible] తో [illegible] వహిం

త [illegible] వంబున [illegible] బుద్ధి [illegible] కముగ

వధింప [illegible] కావున వసిష్ఠ [illegible] పాదంబుల

[illegible] చితీరుదున

ని [illegible] కార్యము సే

యుదువని [illegible] (రాముని నుద్దేశించి) రా

మా! సుగుణధామా! [illegible] .01

ఉ. [illegible]రాధం బొక యింతయైన నెఱుఁగక మోమూని, సత్య[illegible]
విపరీతంబుగ భావలఁ బలికి, పృథ్వీ గూల్పు మన్నంతనే
[illegible] సమ్మతించితి వా? నీ విశ్వామిత్ర్యము జేయఁగా
నప వాదల్ జనియించునే యనుచు నీ వాత్మన్ విచారింపవో?

రఘువంశజా! నిరంతరసత్యవ్రతాచారంబునకుం దానకమ్మై, దానధర్మం
బులకుఁ బట్టుకొమ్మయై, సుగుణంబునకుఁ బేటియై, యార్తర
క్షణంబున కిక్కయై, విలసిల్లు నిక్ష్వాకువంశంబున జన్మించి,
[illegible]ంబును, దేవ[illegible]ంబును, గావించి లోకంబుల
[illegible], ధర్మ[illegible], [illegible]
[illegible] పరిపాలించుచున్న సీతాపతి మాట
[illegible] నాకిప్పు
[illegible]ది.

[illegible]
[illegible]
[illegible]
[illegible] చంద్రోదయా.

[illegible]! [illegible] ధర్మమని
[illegible] విశ్వామిత్రుండు [illegible] గొండ
[illegible]! [illegible] యంబుల
[illegible] నవసర[illegible]? [illegible] విష్వాంశ
[illegible] జన్మించిన [illegible], మునులును,
[illegible]? [illegible] భగవత్స్వరూ
[illegible] భూపతుల
[illegible] ([illegible])

10. అనుబంధము.

విశ్వా—దేవా! [illegible] విచారింపవలసినవాఁడను. బ్రాహ్మణుడం [illegible]
వ్వారిం. ఇందులకుఁ దగిన కర్తవ్యము [illegible] నాలోచింపవల
యునుగదా!

ధర్మ—మంత్రీ! ఇందులకుఁ గర్తవ్యమేమున్నది? రాముండు విశ్వా
మిత్రప్రేరితుండై నన్ను [illegible] ప్రాణముల్ [illegible]
[illegible] నానాస్త్రములను [illegible] యంతయు
భీతిలేదు. కావున నిప్పటి మనము [illegible] "సీతకే
యంబోవు కార్యము ధర్మమైనది కాదనియు [illegible] వచ
నంబుల [illegible] న్యాయాన్యాయములను [illegible] సినదని
యుఁ," చెప్పుమని [illegible] బంపినచో బా
గుండును. అందులకు [illegible] యాతనితోఁగ
య్యంబునకుఁ గడంగుటయే కర్తవ్యము. [illegible] జయా
పజయంబులు దైవాధీనంబులు.

చారు—(తొందరగాఁ బ్రవేశించి) ఏమనిరా! నాథా! రామునితోఁ డఁ
[illegible]

[illegible] [illegible] [illegible] [illegible] మిత
[illegible] [illegible] జద్ధన
[illegible] శ్రీ[illegible] [illegible] ప్రభుఁ
[illegible] [illegible] వే.

ధర్మ—[illegible]

తే. గీ. [illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible] న

[illegible] గాని, [illegible] ధర్మ [illegible] న్న
[illegible] నరక [illegible] తప్రియుడు! [illegible] ధమము
నాచరించితినని గాఢేయుం డాతనితో వచించి [illegible] జంపుట
[illegible] ఇప్పట్టి [illegible] ! [illegible]
[illegible] ధర్మ [illegible] చెప్పు
[illegible] చేయుదును.
[illegible] తోక [illegible] నత్తి
[illegible] నను [illegible]
[illegible] రకులం [illegible]
[illegible] భువనైక [illegible]
[illegible] రావణుని [illegible] సం [illegible] గ్రామ [illegible]
[illegible] సంతసించెను.
దానికేమి? రావణునిం దనవాలమున [illegible] గ్రీవాదులయం
[illegible] లేవ [illegible] న [illegible] లన [illegible]
యయా—రమణీ! అదియుంటే [illegible] అతనిపరా
[illegible] దాల్చిన భాగ్యం [illegible]
[illegible] అతడు [illegible] ప్రతి
[illegible] కర్తవ్యము [illegible] అం
[illegible] నాకంటికిగా [illegible] దు.
చారు—నాథా! అబలనైన నేను సాహసము [illegible] పలుకుచున్న
[illegible] గతక్షణ బి
[illegible] గాక మనకుబంధు
కోటి [illegible] దవిన్యూనవి వైనను దలం
[illegible] పుణ్యమూర్తీ. కా
[illegible]

[illegible] దాస్యములం బడినచో [illegible] రక్షింపకయుండునా!

యయా—సరిమణీ! ఇటువినుము. నేనును నాకొడుకులును వంశ ప్రతిష్ఠాపరులుండనే, [illegible] యుండి, వీరుఁడన ని లోకమున నించుక ప్రఖ్యాతి [illegible] యుంటిని. ప్రస్తుత [illegible] శ్రీరాముని విష్ణుమూర్తి [illegible] సంగతి [illegible], [illegible] రాజాగ్రే దలంపుము. అట్టిచో నేను స్వకులాభిమానమును, పౌరుషమును పరిత్యజించి, రక్షింపుమని యాతనిపాదములకె ట్లు మ్రొక్కుదును? (ఇరువురు యూరకయుండి) పోనిమ్ము. ఆ [illegible] శరణాగతుండను [illegible] యంతయు లేదు. ఒ క వేళ శభిమానమును వీడి యాతనిం జేరి శరణము వేఁడెదనుగాఁ క వేఁడినను నన్ను జంపుదునని ప్రతిన బూనిన యాతఁడు నన్ను రక్షించుట కెట్లు సమర్థుఁడగును? [illegible] వట్టియాన [illegible] కాని మఱియొండుగాదు.

పౌరు—ఆహా! నేనెంత దురదృష్టవంతురాలను. (చింతించును)

యయా—[illegible]! నీవు చింతించెద వేల? నాకిప్పుడు వచ్చినహాని యే [illegible] మున్నది?

పౌరు—నాథా! మీరట్లన్న నేనెట్లు మనఁగలను. [illegible] మిమ్ము వ ధించుటకుఁ బ్రతిన బూనిన [illegible] బగిలిపోవు చున్నది. [illegible] సను దర [illegible] నే [illegible] చింతింపక యెట్లుండుదును? [illegible] లోకజగమును [illegible]?

యయా—సుందరీ! చింతింపకుము. [illegible] కాని య [illegible] యితరమ గు [illegible] పెద్దలనుగనిన వంశ

నమ్ము శేషుఁడు [illegible] చిత్తమందు [illegible] అట్టిచో నా [illegible] గల్గు గదని నో[illegible] [illegible] కాని నే ను, [illegible] [illegible] [illegible] [illegible] గ[illegible] చింతించుచుంటి.

రావణుఁడు—హనుమంతా! యాగమున కేల ప్రతికూలుఁడవు? [illegible] యొక [illegible] [illegible] ప్రస్తుతము [illegible] యము సర్వజ్ఞుఁడు.

హనుమ—దీనిం గూర్చి విచారింపనేల?

తే. గీ. భుజబలపరాక్రమములను ♦ బోరి ప్రాణ
ములను గోలుపోని [illegible] ♦ వలయుఁగాని
[illegible] ♦ [illegible] చ
[illegible] నంబువందు. నో[illegible]!

ఇంక నేను యుద్ధము సేయుటయందే కృతనిశ్చయుండనై యుంటిని. అం [illegible] ప్రథమంబు నిర్వహించుటకు మనకు దరమ్ముగాదు. రాముని ముందు నిలబడి పోరాడుటకు బ్రహ్మా దులకే శక్యముగాదు. అట్టిచో నేననఁ నెంత? అయినను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నేదేవుఁడైన [illegible]! [illegible] [illegible] దేహం బెప్పటికైనను మరణం బు నందవలసినదే. [illegible] విరోధంబుచేనైనను, బం ధుత్వంబుచేనైనను, మైత్రిచేనైనను, హరిం గీర్తించినవారు [illegible].

తే. గీ. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]

బలికఁ బొసఁగు, నీకున్న ♥ భవ్యరాజ్య
హస్తమున జచ్చి మాత్రంబు ♥ నరదగలేను.

దీనికై నీవు విచారింపఁబనిలేదు. మనకొక్క చిన్నకుమారుఁడుండెనఁగదా. వానిని నీవు పెంచి పెద్దవానిగ గావించి రాజ్యాభిషిక్తుని జేసి సంతోషింపుము. సమస్తంబును దెలిసిన నీకు నేనుజెప్పవలసిన దేమియులేదు.

విశా—మహారాజా! ఏమిటీమాట బలికితిరి?

చారు—మనోహరా! నీ మాటలు విని నా హృదయంబు వేయిచ్రక్కలుగాక నిలచియున్నదిగదా? మీరులేని నా బ్రతుకేల? ఆరాముండు నన్నుగూడ జంపినచో బాగుండెను గదా! ప్రాణేశ్వరా! మిమ్ముబాసి నేనొక్క త్రుటికాలమైనను జీవంబుల భరించి యుండఁజాల. కావున నాయందు గరుణించి మీరు రామచంద్రునితో బోరాటంబునకు గడంగక పూర్వమే మీ ఖడ్గంబుచే నా కంఠంబును నఱికి, యనంతరము కయ్యంబున కేగుఁడు. ఇదియే నా ప్రార్థనము.

యయా—ఎంతదారుణ మెంతదారుణము! (మూర్ఛిల్లును)

[తెరలో గానము వినవచ్చును.]

11. అనుబంధము.

యయా—(మూర్ఛదెలసి) నారాయణస్మరణ జేయుచు నెవ్వరోయిట్లు వచ్చుచున్నట్లున్నారు.

విశా—ఓహో! బ్రహ్మమానస పుత్రుఁడగు నారదమునివలె నున్నాఁడు.

యయా—(పరికించి) అవును. విపదంబుధిలో మునింగియున్న మనలను దరింపఁజేయుటకే యీతఁడరుదెంచుచున్నాఁడని తలంచెదను.

[నారదుఁడు—ప్రవేశించును.]

నార—(తనలో) ఆహా! నాకుఁగలహము ప్రాప్తింపని దినం బుపవా

సంభాషణాకళ్యాణము ఈమధ్య నెక్కడను గలహంబులు వీక్షింపక యుంటచే నాకేమియు దోచకున్నది. ఎక్కడనైనను నెవ్వరికైన గలహంబుబెట్టి యానందింతునన్న నెందును గార్యంబు గనుపింపక యున్నది. (ఆలోచించి) సరే! జ్ఞప్తికివచ్చినది. యయాతి తన్నవమానించెనని విశ్వామిత్రుండలిగి రామునియొద్దకేగి కొండెంబులను జెప్పి యయాతిని జంప రామునిచే బ్రతినబట్టించెనుగదా? కానిమ్ము. ఇప్పుడు నేను యయాతియొద్దకేగి యాతని నెట్లయిన హనుమంతుని శరణంబు బొందుమని చెప్పెద. దీనిం జేసి, హనుమంతునకును, రామునకును, బోరాటంబు సంభవించుటయు, విశ్వామిత్రుని ప్రతిజ్ఞ భంగమగుటయు దటస్థించును. ప్రస్తుతమింతకంటె నానందదాయకంబగు కార్యమింకొక్కటి గానబడుట లేదు. (ఎదుటజూచి) అదుగో! యయాతినృపుండు భార్యాసమేతుడై రాముని ప్రతిన విని కార్యాలు విచారించుచు నిచ్చట నున్నవాడు. ఈతనిం జేరి ధైర్యమ్మును జెప్పెద. (ఇంచుక నడచును)

యయా — (నారదుని సమీపించి) మునీంద్రా! వందనములు.

చారు — సంయమీంద్రా! భవదీయ పాదపంకేరుహంబులకు దీనురాలు నమస్కరించుచున్నది. ||

నార — దీర్ఘసుమంగళీభవ! ( ) —

చారు — భవదమోఘాశీర్వచనంబు ఫలించుగాక!

(అందరును నాసనంబుల నధిష్ఠించుచున్నారు)

నార — రాజా! నీవు నేమిటికిట్లు చింతాక్రాంతుడవై యున్నట్లు తోచుచున్నది. అందులకు గారణంబు వినదగినదైన చెప్పగోరెద.

యయా — మహాత్మా! త్రిలోకసంచారివగు నీకు దెలియని విషయంబులు చతుర్దశభువనంబుల యందెచ్చటనైన నుండునా?

నా సంతాపంబునకుఁ గారణంబు నీ వెఱిఁగియుండియు నా నో
ట వినఁదలంచి యడుగుచుంటివని తలంచెదను.

నార—(దివ్యదృష్టిఁజూచి) రాజేంద్రా! నీసంతాపంబునకుఁగారణం
బంతయు దివ్యదృష్టిచేఁ గంటిని. విశ్వామిత్ర ప్రేరేపితుండై రా
ముఁడు నీయెడలఁ జేసినప్రతినకై కటా! యింత చింతించుచుంటివి

చారు—అవును మహాత్మా! మహావిపదాంబురాశిలో మునిఁగి మా
ర్గమేమియు గానక యెట్టెటుఁ గొట్టుకొనుచున్న మాకు నౌక
నై యుద్ధరింపుము. నీకు వందన మాచరించెదను.

నార—నృపాలా! రామునిప్రతిజ్ఞ వింటివిగదా! అందులకు నీ వేమిక
ర్తవ్య మాలోచించితివి?

యయా—మహాత్మా! ఇట్టియధర్మకార్యము సేయుట తగదు. కావు
నఁ బ్రతిన విడుమనియు, నందుల కంగీకరింపనిచో యుద్ధమునకు
సంసిద్ధుఁడనై యుందుననియుఁ జెప్పుటకు రామునికడ కొక
దూతను బంపఁదలంచితిని. అతఁడు న్యాయమార్గస్థి ప్రతినవి
డువనేరకున్నచో సమరము సేయుట యాదేనిశ్చితాభిప్రా
యుఁడనై యున్నాఁడ

నార—(నవ్వుచు) ఎంతవెఱ్ఱివాఁడవు! రామునితో యుద్ధము సేయుట
కుఁ దలంచితివా? నీ వాతనితోఁ బోరి జయంబుఁ గాంచఁగలవా.

యయా—మహాత్మా! జయంబుఁ గాంచఁగలుగుదునను ధైర్యంబుతో
నే నది తలపెట్టలేదు. క్షత్రియధర్మంబు గావున నే నట్లు సేయఁ
దలంచితిని.

చారు—దేవా! నా పతిప్రాణంబులు రక్షించుకొను నుపాయం బేది
యైనఁ జెప్పి మమ్ముద్ధరింపుము.

నార—రాజా! నిన్నుఁ జూచిన నాకు మిగుల జాలి కలుగుచున్నది. విష్ణు
మూర్తియగు రాముఁడే భూభారంబుఁ దొలగింప భాస్కరవంశ

బునఁ బ్రాదుర్భవించి లోకకంటకులైన రావణ కుంభకర్ణాదులను ఘోరసంగ్రామంబున నుక్కడగించి మునులను, దేవతలను సముద్ధరించినాఁడు. విశ్వామిత్రుని ప్రేరణచే నీయెడలనిట్టి ప్రతిజ్ఞఁ దాల్చినఁగాని లేకున్నచో నిరంతర ధర్మవ్రతాచారపారీణుండవగు నీజోలికతఁ డరుదెంచువాఁడు కాఁడు. ఆరఘునందనుఁడు పూనిన ప్రతిజ్ఞను హరిహరాదులైనను దప్పింపఁజాలరు. సంగరంబున నాతని యెదుట నిలుచుటకు రుద్రునకైనను శక్యముగాదు. అట్టిచో నీవేడ? ఆతనితో యుద్ధముసేయుటేడ? ఆప్రయత్నంబును మానుము.

యయా—మునీంద్రా! అటుమూని నేను జేయవలసిన కార్యమేది?

నార—నేను జెప్పినట్లు చేసినచో నిక్కముగ నీవు రక్షింపబడుదువు అందులకొంతయు సందియములేదు. నేను జెప్పెడు యుపాయంబుఁదప్ప నీవు రక్షింపబడుటకు వేఱొక మార్గంబేమియు లేదు.

యయా—నాయందుఁ గరుణఁబూని నన్నుద్ధరింపఁదలంచిన నీయాజ్ఞ ననుసరింపక యుందునా?

నార—ఇటువినుము: హనుమంతుఁడు రామునకుం గడుఁగూర్చు భక్తుండని నీ వెఱుఁగుదువుగదా! ఆతఁడిప్పుడు కిష్కింధాపుర ప్రాంతవనంబున నున్నవాఁడు ఇప్పట్ల నీవాతని యొద్దకేగి శరణంబందితి వేని నీకభయమిచ్చి రాముని బారిఁబడకుండ రక్షింపఁగలఁడు.

యయా—మహాత్మా! నీపలుకులు నాకుమిగుల నచ్చెరువుఁ బుట్టించుచున్నవి. నీవు హరిభక్తుండవగుటం జేసి రామునకు నన్నొప్పగించు తలంపుతో హనుమంతునిఁ జేరుమని పలికితివి. కాకున్నచో రామభక్తుండగు హనుమంతుండు నన్ను రక్షించునా? ఇది వట్టిమాట. మునివర్యా! హా మన్నా. నాగతి యెట్లున్న నట్లగును.

నార — రాజా! నేనసత్యము పలుకలేదు. హనుమంతుఁడు శరణాగతత్రాణ బిరుదాంకితుఁడు. నీవిప్పుడచ్చోటికేగి ముందుగ "శరణు శరణ"ని యాతని పాదంబులపైఁ బడినచో నభయమిచ్చితినని పలుకును. అనంతరము సంగతి దెలుపుము. అతఁడు నిన్ను రక్షించితీరును. నాపలుకులు విశ్వసింపుము. హనుమంతుని యందున్న కృప చేతనైనను రాముండు నన్ను రక్షించితీరును.

యయా — మునీంద్రా! నీపలుకులు విశ్వసింపవచ్చునా?

నార — సందియము లేదు. నేఁడే ప్రయాణమై పొమ్ము, నేనేగెదను.


12. అనుబంధము.


(నిష్క్రమించును.)

యయా — రమణీ! మునీంద్రుని వచనానుసారిణినై హనుమంతుని సన్నిధి కేగుటకుఁ దగిన ప్రయత్నంబు చేసికొనవలెను. రమ్ము.

(అందఱు నిష్క్రమింతురు)

ఇది తృతీయాంకము.





శ్రీ

హనుమద్రామ సంగ్రామము.

చతుర్థాంకము.

కిష్కింధాపుర ప్రాంతోపవనము,

[హనుమంతుఁడు ప్రవేశము.]

13. అనుబంధము.

హను— (తనలో) ఆహా! రఘునందనుని దివ్యపాదారవింద సందర్శనం బాచరించి పెక్కుదినంబులయినది. నాచిత్తం బాతనిం జూడ మిగులం దత్తరమందుచున్నది. అతని పాదచింతనంబు లేక నేనొక్కదినంబైనను బ్రతుకఁగలనా. భళిరా! రామభక్తియెంతకుం జాలదు, సంసారవారాశిలో మునింగి, దరిం గానలేనివారికి మార్గంబుం జూపునది యదియే కదా! ముక్తికాంతాసంగమంబునుం గూర్పం జాలునది నొడఁగూర్చి, దారిద్ర్యవిధ్వంసంబు గావించి యశముం గూర్పునదియు నదియే కదా. వేయేల! శ్రీరామభక్తికి మించినది వేఱొకటియు లేదు.

శా. శ్రీపద్మోద్భవశంకరాద్యమర సం ♦ సేవ్యంబు సుజ్ఞానస
ద్దీపాంకూరము దుష్టగర్వజనతా ♦ శ్రీనాథ నిర్మూలముం
బాపారణ్యదవాగ్ని మోక్షపదవీ ♦ ప్రాసాదమార్గంబు; ల
క్ష్మీపద్మాయుతలోచనాధవుసున ♦ శ్రీమంత్ర రాజంబిలన్.

మ. దురితౌఘంబుల్ పదివేలొనర్చిననదో ♦ డొక్కొక్కమారైన; భా
స్కరవంశాబ్ధి శశాంక! శశ్వదకళంకా! రామ! శ్రీరామ! యం

చు దహనఁ దేర్కొనినంత నేమిగుల సం • శుద్ధాత్ములై యొప్పచుం
దురు భక్తౌఘము భూతలంబునను సం • తోషప్రభావాఢ్యులై.
ఆరామనామమహిమం బాశంభుఁడే యెఱుంగునుగాని తక్కినవారె
ఱుంగ సమర్థులుగారు.

[అంగదుఁడు ప్రవేశించును.]

అంగ—(తనలో) ఇదుగో హనుమంతుడీవనంబున నేదియో చేయు చున్నాఁడు. (పరికించి) చేయుట కేమున్నది. నిరంతరమును రామనామచింతనమే యాతనికి భోజనము.

మ. ధరణీభార నివారణంబునకు దై • త్యశ్రేణిని గూల్ప భా
స్కరవంశంబున జన్మమందిన మహా • కారుణ్య తేజోనిధిన్
హరి; సీతాధవు; రాము; నిత్యము మదిన్ • ధ్యానించు రాజిల్లు నా
నరుఁడీ కేసరిపుత్రుఁడేమి, తొలిజ • న్మంబందుఁ గావించెనో?

ఆరఘునందనుని సేవించిన వానరులమగు మాకందఱికిని నిట్టి ప్రభావము గలిగెనా (హనుమంతుని సమీపించి) ఆంజనేయా! ఒంటిగ నిచ్చోటఁ గూర్చుండి యేమి సేయుచుంటివి?

హను—చేయుట కేమున్నది. రామనామచింతనంబు దప్ప నాకితరమగు కార్యమేమియు లేదుకదా!

అంగ—నీకెప్పుడుచూచినను రామస్మరణంబు సేయుచునే యుందువు. ఆశ్రీరాము కారుణ్యరసంబు గ్రోలుటకు నీవు తొలిజన్మంబున నెట్టిపూజలు గావించియుంటివో కదా! రామభక్తప్రాయుణుండవగు నీప్రభావంబు వర్ణింప శేషునికైనను దరంబుగాదు

హను—అంగదా! ఆరామనామచింతనం బెంతకుఁజాలదు

తే॥ గీ॥ పాపముల నెల్లఁ జోఁ ద్రోలు • భవ్యసుఖము
లైన నాసగలుగనీదు • మహిత మోక్ష
పదవినొడఁగూర్చు; యశమిచ్చు • భక్తి మీర

రాముఁగొల్వఁజాలిన, భక్త • రాజి కెప్పుడు.

అంగ—అందుకు సందియం బావంతయు లేదు.

హను—చూడుము. నేనును మీవలె నొక్క వనచరుండనే కాని సా

క్షాద్విష్ణుస్వరూపుండగు రామపదపద్మారాధన పరుండనై

యుంటచేతనే నాబలశౌర్యంబు లింత శోభ కెక్కినవి.

సీ. శ్రీరాముదయచేత • సీతాసతినిగాంచ

నంభోధిలంఘించి • యలరినాఁడ

అతనికృపచేత • నమర్త్యారివృత్రుఁడౌ

నక్షునిదర్పంబు • నడఁచినాఁడ

కాలకాలునిబోలు • కాలనేమిని రాము

దయచేతఁ దునుకలుగా • జంపినాఁడ

స్వామి శ్రీమూర్తి కే • సంజీవిని ధరంబు

నిచ్చమైనానాఁడు • దెచ్చినాఁడ

తే॥ గీ॥ తేయునేఁ; మెయ్యది చేసి • వెలసినాఁడ

భవ్యగుణధాము శ్రీరాము • భవవిరాము

సూర్యవంశాబ్ధిసోము స • ద్యోగ్యకాము

కరుణచేతనే యచ్చున్న • నదియు మయ్య.

నాబలంబునకును, నామహామహిమంబునకును, రఘునందనుని దివ్య

కృపయే కారణము. (ఇచ్చుక యుద్ధారకుండై యాలోచించు

చున్నాడు.)

అంగ—హనుమంతా! ఏదియో దీర్ఘాలోచనము చేయుచున్న

ట్లుంటివే.

హను—వమియును లేదు. శ్రీరామపాదారవింద సందర్శన మాచరిం

చి పెక్కుదినంబులైనది. (కన్నదుడుట నభినయించి) ఏమిటీ!

శ్రీరామనామంబు స్మరించినంతనే నా యెడమకన్నదురుచు

న్నది? ఇంతల కేమి కారణమో కదా!

అంగ—ఇట్టి నిమిత్తంబులతో నీ కేమి పనియున్నది?

హను—అట్లుగాదు. ఏకారణంబుచేతనో కాని నాయెడమకన్ను మిగులనదుకుచున్నది. ఎడమభుజము దోగుచున్నది,

శా. సాకేతంబున జానకీధవుఁడు మిం ♦ చన్ భ్రాతృవర్గంబుతో
ప్రాకట్యంబుగ సంతసంబున కుశలియై ♦ రామాత్మజుల్ తల్లియౌ
భూకన్యామణితోడ సంతసముగదా ♦ పూర్ణానుమోదాత్ములై
నాకుఁ దోఁచక యున్నదేమి; మహానందంబు నన్నాపెడిన్

ఇప్పుడు నాకడుపంతయుఁ జేయివెట్టి కలఁచినట్టులున్నది. ఇందులకేమి కారణంబో యని తలఁచుచున్నది.

అంగ—హనుమా! నీకిక నీవృథాదూరాలోచనలేమి. రామాదులందఱును నయోధ్యయందుఁ గుశలులై యుందురు. అందుల కేమియు సందియముండదు. వీనికై కొన్ని చిత్తంబు కొంచెము వికలతఁ జెందియుంటచే నట్లు దలఁచుచుంటివిగాని మఱియొండు గాదు. చిత్తంబును బదిలపఱచుకొని గృహంబున కరుదెంచి యొక్కింతసేపు విశ్రమింపుము.

(తెరలో)

అయ్యో! శరణాగతత్రాణబిరుదాంకితుండును, రామభక్తుండును నగు హనుమంతుఁడెచ్చట నున్నవాఁడు? (ఇంకను యూరకుండి) ఆకనుపడు వనంబున నంగదునితో నున్నవాఁడనియా చెప్పుచుంటిరి. సరే. నేనాతని నిప్పుడే సందర్శించెద.

హను—అరగదా! ఎవ్వరో సన్నదుగుచు నిట్లు వచ్చుచున్నట్లున్నది.

యమ—(ప్రవేశించి తనలో) ఆహా! ఆ రామునిచే నే నిట్టి దుర్ధశఁ జేరులోపుగనే యురుదెంచి (తనప్రతిజ్ఞ చే) దిర్యక్కోనునే మాయాసభయంబునఁ గనరయంబునఁ బరుగులెత్తుచు వెనుకఁదిరిగి

చూడక యిప్పటికిచ్చటికిఁ జేరుకొంటి. (ఎదుటంజూచి) అడుగో హనుమంతుండచ్చట నంగదునితో నేదియో భాషించుచున్నవాఁడు. ఇంక నేనీతనిఁ జేరి శరణంబు వేఁడెదను. (ఇంచుక యాలోచించి) రామభక్తుండగు నీతఁడు వాక్యముందుగ నభయమిచ్చిన నిచ్చుఁగాక. నా సంగతివినిన యనంతరంబున రామునియందుండు భక్తిచేఁ దన ప్రతినవీడి యాతనికి నన్నప్పగించునేమో, యనుసందియము నా డెందంబునఁగలుగుచున్నది. ఈతఁడంత యధర్మపరాయణుఁడా? చేసిన ప్రతిజ్ఞకు భంగము గావించి ప్రవర్తింపఁదలఁచునా? అట్లు చేయువాఁడుగాఁడు. ఈతఁడు నాకుఁ దప్పక యభయంబిచ్చి తీరును. రాముండును సీతనియందున్న దయచే నన్ను రక్షించితీరును. ఒకవేళ రాముండు నన్ను రక్షింపనని చెప్పినచో సీతఁడేమిసేయునో శ్రద్ధా! చేయుటకేమున్నది. రామునితో నన్ను రక్షించుటకీతఁడు సమరమే చేసితీరును. సమరమన్న నాకనుసందియంబగుచున్నది. ధరాభారావతరణార్థమై జన్మించి లోకవిద్రావణుండగు రావణునిఁ బుత్రామాత్య భృత్యాదివర్గంబుతోనేలంగూల్చిన రామునితో హనుమంతుఁడు పోరుసలుపఁ (ఆలోచించి) ఈతఁడుమాత్రము సామాన్యుఁడై యున్నాఁడా? రుద్రుని యంశంబున జనించినవాఁడు. కాకున్నచో రామరావణయుద్ధంబున నీతఁడంత ప్రభావంబెట్లు చూపఁగలఁడు? కావున నావిషయమై నేను సందియంబంది నవసరము లేదు. (ఇంచుక యూరకుండి) ఇంక నేను జాగుసేయనేల? నారదమునీంద్రుఁడు వచించిన తెరఁగున సీతని పాదాబ్జంబులఁబడి శరణంబువేఁడెద. (ఆలోచించి) నేనీతని శరణంబు నొందవలసినదేనా? సాటిక్షత్రియప్రభుండు నాకుఁగీడు సేయుచుండెనుగావున

నీవభయంబిమ్మని వీరచరిత్రుఁడ నైన నేను బలుకుట కెట్లు సమ్మ
తింతును. సమ్మతింపక చేయునది యేమున్నది? ఈ మార్గంబునఁ
గాక వేరొక మార్గంబున నీవు ప్రాణంబులను రక్షించుకొనఁ
జాలవని మునివరుండు నొక్కి వక్కాణించెనుగదా! అయినను
నికార్యంబు నక్షత్రియధర్మమునకు విరుద్ధమేమున్నది? తా
నశక్తుఁడై యుండు సమయమున శత్రురాజులతో సంధిఁ జేసి
కొనుటగాని, లేక యితరుల సహాయమపేక్షించుటగాని క్షత్రి
యధర్మమే కదా. (తన్నుద్దేశించి) ఓయయాతీ! నీయవస్థ
నేఁటికెట్లు వచ్చెనది. ఇంక నీవు సందియ మందకుము.

మ. అభిమానంబునఁ జంపుకొమ్ము, సమరవ్యాపారము మానుము; వీ
తభయోద్రేకము వీడుము; ధైర్యమున జిత్తంబందు నర్జించి వే
న, భయంబిమ్మని యంజనీసుతుని పాదాబ్జంబులం బ్రొక్కు, స
చ్ఛుభముల్ చేకురు; భీతిపోవుఁ గడు సంతోషంబు చేకూరెడిన్.

14. అనుబంధము.

ఇంక సందియంబంద నేల! తొందరగా నేగి హనుమంతుని పాదంబులపైఁ
బడెదను. (తొందరగా నడచి హనుమంతుని చరణంబులపైఁ
బడి) శరణాగతత్రాణ బిరుదాంకితా! రామకార్యధురంధరా!
శరణు, శరణు. (పాదంబును గట్టిగఁ బట్టుకొనును)

హను—(తనలో) అక్కటా! ఇతఁ డెవ్వరో నృపాలుండు. ప్రాణభీ
తార్తుఁడై నా శరణంబందినాఁడు. (ప్రకాశముగా)

మ. అరివంశాబ్ధితటాకముం గలఁచు దైత్యానేకపానీకసం
హరుఁ డుండా హరి వచ్చుఁగాక; జలధిస్థాంతుండునైనట్టి శం
కరుఁ డేవచ్చినఁగాక; దేవతల రాట్కిన్ జూచి ముల్లోక జి
త్వరులే తెంతురుగాక నీకభయహస్తంబిచ్చినాఁడన్ నృపా.

ఓయీ! నృపాల! భయంబు విడిచి లెమ్ము.

15. అనుబంధము.

యయా—(హనుమంతునిచరణంబులపై నుండిలేచి తనలో) అమ్మయ్యా! ఇప్పటికి ధైర్యమువచ్చినది. శరణాగతరక్షణ బిరుదాంకితుండన నీతని కేచెల్లును. (ప్రకాశముగా) మహాత్మా! ఆంజనేయాభిధానా! నీనిర్హేతుక జాయమానకరుణ కనేకవందనంబు లర్పించుచున్నాఁడను.

అంగ—(హనుమంతునిజూచి) హనుమంతా! ఈతఁడెవ్వరో; ఎవ్వరివలన భయముగలిగి నీశరణమందెనో ముందెఱుఁగకుండ నభయంబిచ్చితివి. దీనంజేసి మన కేమిహాని వాటిల్లునోకదా.

హను—అంగదా! నేనును నదియే యాలోచించుచుంటిని. అభయమిచ్చితిని. రోటఁ దలఁదూర్చి రోఁకటిపోటునకు వెఱువనేల? ఈతనియుదంతం బేమియో యరయుదము. (యయాతితో) ఓయీ! నీముఖంబుఁజూడగా నీవు చెప్పకుండ నే రాజవని తెలియుచున్నది. నీకెవ్వరివలనఁ బ్రాణభీతిగలిగి నాశరణుఁజొచ్చితివి? నీ యభిధానంబేది? నీ వేలురాష్ట్రంబెయ్యది? నీసంగతియంతయు సవిస్తరంబుగఁ దెల్పుము.

యయా—(భయము నటించును.)

అంగ—రాజా! నీవు భయమంద నవసరములేదు. ఈతఁడు నిన్ను రక్షింతునని యభయమొసంగెనుకదా? ఇంక నీవు భయంబు విడిచి నీ నిజసంగతిఁ దెలుపుము.

హను—సందియంబందక చెప్పుము. (వీఁపుఁ జఱచుచున్నాఁడు)

యయా—(తనలో) నానిజసంగతి వీరికిఁజెప్పకతప్పదు. చెప్పినచో నీతఁడు నన్నేమి సేయునోకదా! అభయమిచ్చినన్ను విడిచిపెట్టునా? ఈతఁడట్లెన్నటికిని జేయఁడు. కావున విస్తారంబుఁదక్క చెప్పెద. (ప్రకాశముగా హనుమంతునిఁజూచి) మహా

త్మా! హనుమంతా! సూర్యకులప్రావిఖ్యాతుండను. యయా తి యభిధానంబునఁ దనరుచున్నాను.

హను—(సంతోషముతో) ఓహో! నాదైవంబయిన శ్రీరాముఁడు జనించిన సూర్యవంశంబునందే జనించుటంజేసి నీవు మాకెంత యుఁబూజార్హుండవు. ఇంతవరకును నిన్నుసామాన్యనృపతి గాభావించితిని మన్నింపుము. ఇటఁగూర్చుండి నీభయకారణంబును జెప్పుము.

యయా—రామదాసా. ఏమనిచెప్పుదును. నేనొకయాగంబు సేయఁ దలపెట్టి, సకలమునులను దద్విధానంబు నెఱిగించుటకు రావించితిని.

హను—అది మంచికార్యమేకదా! తరువాత.

యయా—అట్లరుదెంచి మునివర్యులనందఱిని నర్ఘ్యపాద్యాది విధులం బూజింపఁదలంచి ప్రథమంబున వసిష్ఠునిఁ బూజించితిని.

హను—బ్రహ్మఋషియు, నిక్ష్వాకువంశజులకు గురుండును నగునాతండట్లు పూజింపఁబడనర్హుడే. తరువాత నేమైనది?

యయా—వసిష్ఠుని బ్రథమంబునఁ బూజించితినని విశ్వామిత్రుండలిగి యాగసభను విడిచిపోయెను.

హను—మొదటినుండి విశ్వామిత్రవసిష్ఠులకు సహజవైరవమున్నదిగదా! వైరాగ్యములేని యోగంబేల? తరువాత?

యయా—తరువాత, యాగప్రదేశంబునుఁజూచుట కరణ్యంబునకేగి, యందలి దుష్టసత్వములను దునిమి యొకవృక్షముక్రింద విశ్రమించి యుండుతరిని, నాకంటికొక వ్యాఘ్రము గనఁబించెను. నేనదిచూచి వెంటనే బాణంబునువిడిచితి. అంతలో నయ్యది హరిణముగా మారినది. ఆ సమయంబున విశ్వామిత్రుండు నాయొద్ద కరుదెంచి కోపావేశమున, నాయాశ్రమహరిణము

వధించితివి గావున నీయంతము జూచి తీరుదునని దారుణమైన ప్రతిన బూన్చెను.

హను—అక్కటా! తాపసులు ధర్మపరాయణులగు రాజులపైదమ కోపము జూపింతురా! తరువాత నేమిజరిగినది.

యయా—మహాత్మా! తరువాతసంగతి నేమని వక్కాణింతును. విశ్వామిత్రుండు రాముని సన్నిధి కేగి నాపై గొండెములను జెప్పి—(అని యూరకొనును)

హను—యయాతీ! చెప్పుము. సందియమందేద వేల?

యయా—నన్ను వధింపఁ బ్రతినపట్టించినాఁడు.

హను—హా! (మూర్ఛిల్లి లేచి) ఓనృపాలా! నీవు నన్నెంతయు మోసపుచ్చితివి. రాముండు నిన్నుఁజంపుటకుఁ బ్రతిజ్ఞఁబట్టుటయు నేను నిన్ను రక్షింతునని యభయం బిచ్చుటయును నా. అన్నా! నేనెంత మోసపోయితిని. ఈసంగతి నీవుముందే నాకేల చెప్పకపోయితివి? అట్లు చెప్పియుంటివేని నేనునీకభయంబిచ్చి యుందునా?

16. అనుబాధము.

యయా—మహాత్మా! క్షమింపుము. ముందుగఁజెప్పినచో నభయం బొసంగవని తలంచియేకదా యిట్లు చేసితిని.

శా. వాలాయంబుగ నన్నుఁగాతువనుచు౯ • భావించినేనిట్లు నీ
పాల౯ జేరితినయ్య! యిప్పుడు, కృపా • పాథోనిధీ! ధీనిధీ!
పాల౯ ముంచిన నీట ముంచిన నరే • భారంబు నీదాట నా
కేలా వేరొకచింతఁ జెందఁ మదిలో? • నింక౯ వరుస్సుందనా.

హను—అక్కటా! అంగదా! వింటివికదా. దైత్యవంశదావానలుండును, నిరంతరకరుణామయుఁడును, శరణాగతబిరుదాంకితుండును, త్రిజగద్రక్షణదీక్షాకరుఁడును, నాకు దైవమును

నగు రామచంద్రుండు జంపుదునని ప్రతిజ్ఞఁబట్టగా, నేనానిన్ను రక్షించువాఁడను నాబలమునకును. శౌర్యమునకును, ప్రతాపమహిమలకును గారణభూతుండైన రామునితో నాకు విరోధముగలైనుగదా? ఓన్నృపాలా! ఎవ్వానికారుణ్యరసము నాపై వెల్లివిరిసియుంటంజేసి, సీతాన్వేషణమునకై శతయోజనాయతంబగు వారాశిని నొక్కకాల్వకరణి లంఘించి లంకజొచ్చితినో, యెవ్వానిదయయుంటచేత సురాసురులకైనను దేరిచూడశక్యముగాని దశకంధర సుతుండైన యక్షుఁఘోర సంగ్రామమున దునుమాడగలిగితినో, యేమహాత్ముని కృపాదృష్టులకుఁ బాత్రుండనగుటంజేసి, మాయావిద్యాధురంధరుండైన కాలనేమిని దృటిలోనేలంగూల్చితినో, ఏదివ్యస్వరూపిని దాక్షిణ్యము నాపైఁ బ్రసరించుటంజేసి, సౌమిత్రినిమూర్ఛఁదేర్చుటకై సంజీవినిపర్వతమును నాభుజస్కంధమునందుఁ బెట్టుకొని సూర్యోదయము గాకమునుపు చనుదెంచి సౌమిత్రిని రక్షించితినో యట్టి శ్రీరాముండు నేఁడునీమూలమునవాకు విరోధి యయ్యెనుగదా! 17: అనుబంధము.

ఉ. పవిత్రదివ్యమహిమ ♦ నెవ్వరు గాంచఁగఁ జాలకుండు రా
దేవకిరీటరత్నరుచి ♦ దీపితపాద సరోజుఁడైన సీ
తావిభునాశ్రయించితిగ ♦ దాయని నంతవ మందుచుంటి నా
నీ విధియిట్లు సేయునని ♦ నేఁ గలనైనను నెంచనైతిఁగా.

అంగ.—హనుమంతా! గతించినదానికిఁ జింతించినందువలనఁ బ్రయోజనంబేమియున్నది. ముందు కర్తవ్యమాలోచింపుము.

హను—(ఎదుటఁజూచి) అదుగో! సుగ్రీవుఁడిట్లు వచ్చుచున్నాడు. అతని కీయుదంతము దెలిపి యనంతరముకర్తవ్యమాలోచింత వచ్చును.

యయా—దేవా! హనుమంతా! ఏమైనను నభయము నొసంగినన్ను విడనాడఁగూడదని విన్నవించుకొనుచున్నాను.

హను—రాజేంద్రా! నీవుభయమందఁబనిలేదు. అస్మదీయభుజబలలక్షితుండవై యున్నంతవఱకును నిన్నెవ్వరుఁ దేఱిచూడఁజాలరు.

యయా—సుగుణచరిత్రా! నాకదియే కావలసినది.

సుగ్రీ—(హనుమంతునిఁజూచి) హనుమంతా! మిట్టమధ్యాహ్నమైనను మందిరంబున కరుదేరక యీవనంబుననుంటివేల? (ప్రక్కనున్న యయాతిఁజూచి) కోటిసూర్య ప్రభాతేజోవిరాజమానుండై యొప్పుచున్న యీపురుషపుంగవుం డెవ్వరు?

హను—(విచారించును)

సుగ్రీ—కుమారా! అంగదా; ఈతఁడెందులకో విచారించుచు నాప్రశ్నంబున కుత్తరుపీయకున్నాఁడు.

అంగ—తండ్రీ! ఈతండు యయాతియనునృపతి. విశ్వామిత్రునకెగ్గు సల్పుటచే నతని ప్రేరణంబున రాముఁడీతనిని జంపఁ బ్రతిజ్ఞఁ దాల్చినాఁడు. ఆసంగతిఁదెలియక హనుమంతుండీతనిని రక్షింతునని యభయమిచ్చినాఁడు.

సుగ్రీ—అన్నా! ఎంతపని జరిగెను.

హను—వనచరేంద్రా! సుగ్రీవా!

తే॥ గీ॥ మొసలికోరలఁ జిక్కి—ను ♦ భూమిఁదుండు
ప్రాణములఁ బాసిపోవక ♦ బ్రతికియుంట
భూరిగుణుడైన శ్రీరాము ♦ మూర్తితోడఁ
బగన బూనుటకే కదా ♦ మదిఁదలంప.

తే॥ గీ॥ "రామశ్రీరామ జయరామ ♦ రామరామ"
యనుచు నొకమారు మదిలోన ♦ ననినయంత

పాపములనెల్ల విడనాడి ♦ భవ్య మోక్ష
పదము; మానవానీకంబు ♦ బడయగలదు.


అట్టిచో నన్నన్నియో విధంబులు గాపాడి రక్షించుచున్న శ్రీరాముని తో వైరము ప్రాప్తించె నన్నగదా! ఇందులకునే నేమని చింతింతును?

తే॥ గీ॥ అభయ మిచ్చితి రక్షింతు ♦ ననుచు జెప్పి
యిందులకు నేను దప్పిన ♦ నెల్ల జగము
లందు; దుష్కీర్తి పాలౌచు ♦ నలరవలయు
నేమి సేయుద మిప్పట్ల ♦ నెంచి చెపుము?

సుగ్రీ — హనుమంతా! దీనికై విచారింపవలదు. ఏది యెట్లు యునను సీతని రక్షణము మనకవశ్యమై యున్నది. మందిరంబునకేగి దీనివిషయమై సంపూర్తిగా నాలోచింతము. (యథాతింజూచి) నృపాలా! రమ్ము.

ఇది చతుర్థాంకము.





శ్రీ

హనుమద్రామ సంగ్రామము.

పంచమాంకము.

[సాకేతపురంబున మందిరములో రాముడు లక్ష్మణుడు ప్రవేశించుచున్నారు.]

రాము——తమ్ముడా!

తే॥ గీ॥ ముందువెనుకలు చూడక ♦ పురుషుడైన
నెట్టికార్యమునైనను ♦ నేనొనర్తు
నంచు; ముందువాగ్దాన మీ ♦ యంగరాద
టంచు; బోధపడియెను నా ♦ కనుజ! యిపుడు.

అక్కటా! ఆనాడు విశ్వామిత్రుం డరుదెంచినప్పు డేయభీష్టంబునైనను దీర్తునని మొదట నేలవాగ్దానం బిచ్చితిని; నిరంతర ధర్మవ్రతాచారపారీణుండగు యయాతిని నాతడు చంపుమని చెప్పెనుగదా. ఆతడు బహుశాంతస్వభావుండనియు నట్టిశిక్ష నందదగినవాడు కాడనియు, [illegible] బ్రతిమాలుకొంటినిగాని తాబట్టిన కుందేటికి మూడేకాళ్లను సట్లాతడు పట్టినపట్టు విడువదయ్యెను. ఇప్పుడు నాప్రతిన జెల్లింపకపోయినచో, క్షత్రియ కులధర్మంబునకు విరుద్ధంబుగావర్తించినవాడనగుదును. అట్లు చేసితినేని మహాపాపంబు నన్నంటగలదు. ఏమిచేయుటకును దోచకున్నది. ఇది యట్లుంచుము. నిన్న నారదుండరుదెంచి వచించిన పలుకులు వింటివా?

లక్ష్మ—అగ్రజా! వినలేదు. నేనాసమయమున మందిరమున లేనైతి.

రాము—ఆవిశ్వామిత్రుని యాగమున, నిరంతరమును మునిక్షేమము విచారించువాఁడును, నస్మత్పాదచింతనముదక్క నన్యచింతనము మనమునఁబ్రవేశపెట్టనివాఁడును, సీతాన్వేషణమునకై నరుఁడుగాని వానరుఁడుగాని దేవతలలో నెవ్వరైనఁగాని చేయనశక్యమైన మహాకార్యము లొనరించి తనస్వామిభక్తిని నాఁడుందు వెల్లడించి మనవంశమును నిలఁబెట్టినవాఁడును, మున్ను సంగ్రామమున రావణునిశక్తిచే నిర్వురము మూర్ఛమునిఁగిన సమయమున సంజీవికుధరముఁ బెకలించుకొని వచ్చినవాఁడునున, గు హనుమంతుఁడు నేఁటికి విరోధియయ్యెనుగదా యని చింతించుచుంటి.

లక్ష్మ—అన్నా! అదియేమికారణము.

రాము—అయయాతి నాకు భీతిల్లి హనుమంతుని యొద్దకేగి శరణమందఁగా నాతఁడు రక్షింతునని యభయమిచ్చెనట.

లక్ష్మ—ఔరా! ఏమిదీ! హనుమంతుఁ డిట్టియకార్యము సేయునా.

శా. ఔరా భీతినిబూనకే యభయమా ♦ హన్మంతుఁడేయిచ్చెఁగా
ఘోరాజిన్ దశకంఠుఁగూల్చి యసురుల్ ♦ ఘోషింపగాఁజేసి వం
దారుల్ సన్నుతిసేయఁగాఁదనదు నీ ♦ ధైర్యంబు, శౌర్యంబుఁ గ
న్నారంగాంచియు నేఁటికిన్ మఱచెనే ♦ యాత్మన్ మహాగర్వియై.

కానిమ్ము అందుకుఁదగిన ప్రతిఫలము నాతఁడందఁగలఁడు. అన్నా! ఇంక యుక్తాయుక్తవిచారణంబెందుకు? నీ వావిశ్వామిత్రునితో యయాతిని వధింతునని ప్రతిజ్ఞవహించితివి. అందుకుఁ దప్పినచో ధర్మవిరుద్ధమగును. కావున నీప్రతిజ్ఞ పూర్తిసేయుటకై యత్నింపుము.

రాము—అవును. అందులకు నేనుసందిగ్ధమానసుఁడనుకాలేదు. కాని

ముప్పు వాయుధమూతి హనుమద్భుజబల పరిరక్షితుండై రాము
ప్పుడున్నాడు. ఇందుల కేమి మార్గమాలోచించుదము.
లక్ష్మ—పోద, బా! చీసికాలోచింపనేల.

తే॥ గీ॥ కన్నుగానక యిట్టుల ♦ ఖండగర్వ
మూని, కానికార్యము జేసి ♦ రయొప్పదున్న
మారుతికుమారుని వేగ ♦ బవరమందు
దాకి నిర్జించుటే యిప్డు ♦ దగును మనకు.

ఆతడీరీతిగావించుట సుగ్రీవుని యనుమతి యుండిరీతును. వారుమున్ను
వాలివధకై మనలను నక్కవినయమును సేవించిరి. కాకున్న
చో నిట్లు చేయుదురా!

ఉ సందితమందకింక ఘన ♦ సంగరరంగమునందు నింక నా
నందముతోడ వేగ గపి ♦ నాధుని వానరసంయుతంబుగా
ముందల వాలియున్నస్థల ♦ ముల్ కవబంధుము శౌర్య మేర్పడగా
డెందమునందు నిట్టులక ♦ డింది విచారమునంద నేటికిన్.

క. నినుమదిలో నం దలపక
జననాధున కథయమును నో ♦ సంగినవానిన్
హానుమని జెండాడగ వే
నను బంపింపుము చనిమొద ♦ నగసమ ధైర్యా.

రాము—(చిరునవ్వు నవ్వి) లక్ష్మణా! హనుమంతుండు సామాన్యుం
డని తలంచితివా?

చ. అసమునన్ దేవదానవ నవ ♦ మానవులోక్కట నె త్తివచ్చినన్
మనమున నించుకైన వసు ♦ మానవమునొందడు భీతి బూనడా
హానుమంతుడు శౌండీర్యవుని ♦ సంచితతేజము బూని పుట్టు; ట
య్యనుపమ శౌర్యవిక్రమము ♦ నందెను నాతని దాశరక్య మే?
అదియుంగాక యాతండు భవిష్యద్బ్రహ్మ యై రాజిల్లును.

లక్ష్మ—అట్లైన నింకమనము చేయవలసిన కర్తవ్యమేమి ?

రాము—ఎవ్వరినైన దూతను నాతనియొద్దకు బంపి యయాతి నీవిడు వుమందము. సాధ్యమైనంతవఱకాతఁడు నాయానతిఁదాటువాడుగాఁడు. అట్లుచేసెనేని తరువాతిప్రసంగముఁజూచుకొందుము.

సేవ—(ప్రవేశించి) దేవా! కిష్కింధనుండి యువరాజంగదుండు దేవరదర్శనార్థమై వచ్చియున్నాడు.

రాము—ఏమీ! అంగదుండరుదెంచినాఁడా! శీఘ్రముగఁదోడ్కొనిరమ్ము.

[అంగదుండు ప్రవేశించును]

అంగ—(తనలో) ఇక్కడకుఁజేరికొంటిని. ఇంక శ్రీరాముని సందర్శించిహనుమత్సందేశంబును దెల్పెదఁగాక. రాముఁడుహనుమంతుని మాటలువిని యయాతినివిడ్చియుండునా? ఉభయపక్షములవారును దమతమప్రాఁతలను విడువారుకారు. తుదకు సంగరమే యొనగూడునని నాకుదోఁచుచున్నది. ఈరాముఁడు మున్ను చెట్టుచాటునడాగి నాజనకునిఁగూల్చి మహాపాపంబు గట్టుకొన్నాఁడు. అదియింతవఱకును నామ్యాదయంబున దగిలియేయున్నది. ఇప్పుడు నిరంతరధర్మప్రవర్తుండైన యయాతిఁవధింప బ్రతినబూల్చినాఁడు. ఉభయులలో నెవ్వరిప్రతిజ్ఞ నెఱవేరునో తెలియకున్నది. రామహనుమంతులిరువురును సామాన్యులని తలంపవలదు. ఇరువురును నవతారపురుషులే. సరే నేనియ్యదియాలోచించుచుజాగుసేయనేల? (రాముంజేరి) మహాత్మా! రామచంద్రా! భవదీయపాదపంకేరుహంబుల కీసేవకుండు నమస్కరించుచున్నాఁడు.

రాము—అంగదా! శుభమగుగాక. ఇటఁగూర్చుండుము.

అంగ—(ఆసీనుఁడగును)

రాము—అంగదా!

శా. సీతాన్వేషణ కార్యయత్నమదగ్ర౯ ◆ జేయుంగ శీఘ్రంబుగా
క్షితి౯ వానరవర్గముల్ బనిచి ష్ప ◆ ధ్వైభవశ్రీ నేమంబున౯
ఖ్యాతి౯ దెచ్చినభానుసూనుడు లస ◆ ద్గాంభీర్యవారాశి; వి
ఖ్యాతప్రాభవమూర్తి యుండెనుగదా. ◆ భద్రానుమోదాత్ముడై.

సీ. నాతమ్ముడాక్ష పరాళిపై ◆ వచరించి ముద్రిక
దనహస్తమందు వేగ ◆ దమునదాల్చె
వానరానీకంబు ◆ పరమహర్షముతోడ
దనవెంటనేతేర ◆ దరలిపోయి
శతయోజనంబౌచు ◆ జాలిని స్తీర్ణమా
జలధిని క్షుట్టిలోన ◆ గాల్యకరణి
దాటి నిర్భీతితో ◆ దానవేశ్వరపురంబు
జొచ్చి సీతాపతి ◆ జూచి మరలి

తే॥ గీ॥ వచ్చినావో కాదనాత్మజా ◆ యవరమందు
మహిత ధర్మము బెర్చి దు ◆ ర్మార్గ నాకు
జానకీవార్త వినుపించి ◆ సంతసంబు
గలుగ జేసినమారుతి ◆ వెలుగుచున్న
వాడు, ఉరత్నియై, క్రొత్తై ◆ బలుతరముయ్యె.

అంగ—దేవరవ కిటుంబురు, మదమిన్ను నేమంబుగనున్నారు.

రామ—వరే. నీవిట్టోట్టి కరుడెంచిన కార్యమేమి?

అంగ— తే॥ గీ॥ దశకంఠభ్రారమునకు నవ ◆ గ్రారవెంత్రి
వస్త్రాన్ముఖ్యమునాటిని ◆ నీకునవనిజుండ
దెలియనట్టివి గలుగునే ◆ వెల్లివిస్తియుండి
అకలంకవాక్యవిమర్శ ◆ దడుగుచుంటి
ననుచు దలపోయుచుంటిని ◆ వాత్మనుండు.

వా: సీతపిగిలివికాన జెప్పెదను. విశ్వామిత్ర మహర్షిరేషణంబున నీవు

యయాతిని వధింతునని ప్రతిజ్ఞసేయఁగా నాతండు హనుమదంతు
ని జేరి శరణమందగా దెలియక యాతనికభయంబు నొసంగినా
డు. పిదప బశ్చాత్తాపమందినాడు.

రాము—హనుమంతుడు యయాతికి నభయమిచ్చిన సంగతి మేమిది
వఱకే విని యున్నాము. తెలియకయే యట్లు గావించెనని త
లంచితిని. సరే. జరిగినదానికేమి! ఇప్పుడాతండు యయాతిని
నాకప్పగించు తలంపునందే యున్నాడని తలంచెదను.

అంగ—దేవా? నీవు దెలియని ధర్మంబు లెచ్చట గలవు? అభయమిచ్చి
మరల విడుచుట యధర్మముగాదా!

రాము—అట్లనా! ఇప్పుడా హనుమంతుని సందేశమేమని?

అంగ—దేవా! అవధరింపుము.

సీ॥ రాతినాతిగ జేయు ♦ రమణీయమైన పా
దాంబుజంబులకు దీర్ఘ ♦ దండంబులనియె
గాధేయుమాటపై ♦ గలుషమింతయు లేని
పుడమీశుజంపుట ♦ పోలదనియె
ప్రతిన జేసితివన్న ♦ మాటయే యెఱుగక
యభయమిచ్చితిని యయాతికనియె
పుణ్యప్రతాచార ♦ భూపాలచంద్రుండు
గావున రక్షించి ♦ క్రాలుమనియె
తే॥ గీ॥ సృష్టికార్యము చేయరగ ♦ నెంచియున్న
చేతగానిది లేదంచు ♦ జెప్పుమనియె
నీవ నామీదజూపిన ♦ నిక్కమైన
కరుణ యెట్టివేళలనైన నతనియందుననియె.

రాము—అంగదా! ఆతని సందేశము వింటిని. యయాతిని రక్షించిన
చో నా ప్రతిజ్ఞకు భంగముగలుగదా? అది యాతడాలోచించిన

వాడు కాడే! నేనందుల కంగీకరింపజాలను. కావున ముందు కర్తవ్యమేమి?

అంగ—దేవా! అదినీకు దెలిసియేయున్నది.

లక్ష్మ—అన్నయ్యా! అది నేనితఃపూర్వము చెప్పలేదా?

రాము—యుద్ధమనా సంగతియే.

అంగ—అట్లనియే హనుమంతుడు మీతో విన్నవింపుమనియెను.

లక్ష్మ—వింటివిగదా! అగ్రజా! ఇంక నాలోచింపబనిలేదు.

రాము—అంగదా! హనుమంతుండు యయాతిని విడువడా!

అంగ—అధర్మమైనకార్యము నాతడెన్నటికి సేయడు.


రాము—అట్లయిన నీవేగి, యాహనుమంతుని స్మృతిఁజెంతయుమఱచి యయాతి సంరక్షణమునకై ధైర్యమునుబూని, రణమున నిలువుమని చెప్పుము.

అంగ—చిత్తము. (నిష్క్రమించును)

రాము—హనుమంతునితో మనకు సమరము తప్పదు. కానిమ్ము. ఇదియెట్లు పరిణమించునో చూతమురమ్ము,

(ఇరువురును నిష్క్రమింతురు)

ఇది పంచమాంకము.



శ్రీ

హనుమద్రామ సంగ్రామము.

షష్ఠాంకము.

కిష్కింధయందలి బయలు.

[ప్రవేశము—యయాతి సమేతముగా హనుమత్సుగ్రీవులు]

హను—ఆహా! సుగ్రీవా!

సీ. ఎవ్వాని ముఖబింబ ♦ మీక్షించుటం జేసి
మదిలోన జింతలు ♦ బాసినాము
యెవ్వానినామంబు ♦ నేవేళస్మరియింప
సకలపాపంబులు ♦ సమసిపోవు
నెవ్వానికృపచేత ♦ నెల్లజగములందు
ఘనకీర్తి తోడను ♦ గ్రాలినాము
యెవ్వానిదయ చేత ♦ నింతప్రభావంబు
గలిగిశూరులమష్టాచు ♦ జెలగినాము

తే॥ గీ॥ తుపనిద్దైవంబుగానెంచి ♦ యెల్లవేళ
లందు మనమునందున నిల్పి ♦ యలరినాము
యట్టి రఘుపుంగవుండు మన ♦ కయ్యోవైరి
నేటి కీయయాతి పుడమి ♦ నేతకతన.

(యయాతింజూచి) ఓయయాతి నృపాలా! నీవు నన్నెంతయు మోస
పుచ్చితివిగదా! పరమబంధువులకంటె నెక్కుడుబంధుడై, దై
వంబులకు దైవంబై, నిరంతరమును మాసేమంబును విచారిం

చుచు, మాబలశౌర్యంబులకు గారణభూతుండైన రాముడు నీమూలంబున నేడు విరోధియయ్యెనుగదా! నీ మూలంబున నాతనితో వైరము రాదవలసి వచ్చినది. ఇట్లగువని యెన్నడును గలనైనం దలపనైతిని. (విచారించుచున్నాడు.)

యయా—(తనలో) ఆహా! ఈహనుమంతుండు తొలుతనాకభయం బొసంగి, యిప్పుడు శ్రీరాముండు తనపైకి లక్ష్మణయుతుండై యెత్తివచ్చుటజూచి మనంబునభీతిల్లెనో, లేక యేకారణంబు చేతనో కాని, యిట్లుసందియమందుచున్నాడు. ఇప్పుడీతండు రామునకు భయమంది నన్నాతని కప్పగింపడుగదా? ఏమో కాని నాడెందంబున భయంబుగలుగుచున్నది. అయినను నీ తనితో నిట్లుపలికి చూచెద. (ప్రకాశముగా) మాన్యచరితా హనుమంతా! నేను భయమంది నీశరణమందితిని. నీవునునా యందు గృపాంతరంగుడవై యభయమిచ్చితివి దానంజేసి నేనుధైర్యచిత్తుండనై మెలంగుచుంటిని. ఇప్పుడు నీముఖంబు జూడగా నీచిత్తం బదియొకతీరుగనున్నట్లున్నది. శ్రీరాముండు సౌమిత్రీ సమేతంబుగా నరుదెంచుటజూచి నీవు భయంబంది యో, లేక రామునియందున్న భక్తికారణంబుచేతనో నన్నా తని కప్పగించెదవేమో యని భయముగలుగుచున్నది. అట్టి దేదైనయున్నచో నాకిప్పుడేచెప్పుము. నీవు నన్నాతని కప్పగించునంత యవసరములేకుండ నేనే యాతనియెదుటకేగి చేత నైనచో రణంబొనర్చెదను. లేకున్నచో నతని హస్తంబున మరణమంది వీరస్వర్గము నందెదను. నీవునన్నాతని కప్పగించి నీవేని నేను చింతింపనుగాని, బలపరాక్రమ సంపన్నుడును శరణాగతత్రాణ బిరుదాంకితుండును నగు హనుమంతుడీరీతి నభయమిచ్చి మరల వీడనాడెనని మాత్రము చింతించెదను.

నీవట్లాచరింపఁ దలంపక నన్నురక్షింపవలెనని యుద్దేశముతో
డనే యున్న యెడల, శౌర్యసాహసంబులఁ బూని సంగ్రామం
బున నిలచి నన్ను రక్షించి చతుర్దశ భువనంబుల యందును
నీయశశ్చంద్రికలను వెలయింపుము.

హను——భూపాలా! నీవు నావిషయమై సందియమంది భయమునొం
దకుము. నాకంఠమునఁ బ్రాణంబున్నంతవఱకును నాభుజబల
పరిరక్షితుండవై నిన్నొకరును దాఁకఁ జాలరు. శరణమందిన
వారిని రక్షించుటకుఁ గంకణము ధరించియున్న నేను రాము
నకు భీతిల్లి నిన్నాతని కొప్పగింతునని కలనైనను మనంబునఁ
దలపవలదు.

శా. అక్షీణప్రకటప్రతాపబలశౌ ♦ ర్యంబూనుచున్ వే సహ
స్రాక్షాదిప్రముఖుల్ రఘూద్వహునిపై ♦ దుంబూనఁగానిమ్ము లో
కక్షోభంబుగ రామభూవరుని సంగ్రామంబునం దాఁకి నిన్
రక్షింతున్ భయమొందఁబోకుమిఁక నై ♦ నన్ భూపచూడామణీ.

యయా——ఇప్పటికిఁగదా ధన్యుఁడనైతిని.

హను——యయాతీ! నీవుభయమొందక, నా వెనుక నుండుము. (సుగ్రీ
వునిజూచి) సుగ్రీవా! అటుచూడుము. అదుగో రామలక్ష్మ
ణులు చాపధరులై యిట్లువచ్చుచున్నారు.

[విశ్వామిత్ర రామలక్ష్మణులు ప్రవేశింతురు]

రాము——తమ్ముఁడా! హనుమంతునితో మనకుఁ బోరాటంబుదప్పద
య్యెను. అదుగో హనుమత్సుగ్రీవులు మనకై యెదురు చూ
చుచున్నారు.

హను——(రాముని సమీపించి)

మ. హరి! నారాయణ! జానకీధవ! విచిత్రాత్యద్భుతోత్కృష్టశోభా
స్కరకోటి ప్రవికాశసన్మకుట రాకాచంద్రబింబాననా!

సురసంసేవిత పాదపద్మయుగళా! శుద్ధాత్మ! త్రైలోక్య సుం
దర! పీతాంబర! భక్తపోషా! రఘునే ♦ తా! రాజకంఠీరవా!

తే॥ గీ॥ ఎవనికృప చేత భూమిఁ నే ♦ నింతవాఁడ
నైతి; నెవ్వాని దయచేత ♦ నలఘు మహిమ
మలరుచున్నది నాయందు ♦ నట్టినీకుఁ
బ్రణుతిఁ గావించుచున్నాఁడ ♦ భవ్యచరిత!

(నమస్కరించుచున్నాఁడు.)

సుగ్రీ — తే. గీ. శాత్రవుండైన వాలిని ♦ సమయఁ జేసి
భవ్యకిష్కింధ నాకిచ్చి ♦ ఘనహితకృపను
కన్నబిడ్డవిధంబునఁ ♦ గాచి వెలయు
నట్టినీకు నమస్కార ♦ మనఘమూర్తీ!

రాము — సుగ్రీవా! మనచిరకాల మైత్రివిషయమై నేను విశేషంబుగ నీకు బోధింప నవసరము లేదు. అంతయు నీకుఁ దెలిసియే యున్నది. ఈయయాతి విశ్వామిత్రునకేదియో యెగ్గు సలుపుటంజేసి నేనతనిని వధింతునని ప్రతిజ్ఞఁబూనినాను. ఈసంగతిఁ దెలియక హనుమంతుం డభయంబొసంగెను. ఇప్పుడు దెలిసినది కావున నతనిని విడుచుట మంచిదని చెప్పుచుంటిని.

హను — దేవా! నీవు సమస్తధర్మాధర్మ సంవేదివి నీకుఁ దెలియనిదేమున్నది? అధర్మకార్యంబు నెట్లు సేయఁగలను? అందుకు నా చిత్తము సమ్మతించునా!

లక్ష్మ — సుగ్రీవా! నీవైన నిట్టిది యుక్తకార్యమనియు, యయాతిని మాకప్పగింప వలసినదనియు నీతనికి బోధింపలేకపోయితివా?

సుగ్రీ — సౌమిత్రీ! అయ్యది యధర్మముగాదా?

లక్ష్మ — ఔమిదీ! మహాధర్మపరాయణునివలె బలుకుచుంటివే! నీవెంత యుఁ గృతఘ్నుండవైతివి. నీకు రాముండొనర్చిన మేలంతయు

మఱువునకు వచ్చినదా! ఓరీ సుగ్రీవా! యిట్టువినుము.

ఉ. వాలియొనర్చు బాధలకు ♦ భావమునన్ సహింపలేక భూ
పాలుని రామమూర్తిపద ♦ పద్మములన్ గదుఁబట్టియుంట; నీ
మేలునుగోరి వాలిని ని ♦ మేషములో ధరద్రెళ్ళ నేసి; త
త్పాలితమైన యాస్థలికిఁ ♦ బట్టముఁగట్టుట నాఁడెఱుఁగవే?

ఇది మరచితివో యితివికాఁబోలు. అదియుంగాక ధర్మమని పలుకుచుంటివి. అగ్రజుని మరణానంతరంబున నాతనిభార్యయగు తారను గూడిన నీకు మేము సేయుమన్న కార్యమభర్మమా!

సుగ్రీ—మీరు నాకుపకార మాచరింపి యుండలేదని నేనెన్నఁడును బలుకలేదు. అందులకు గృతజ్ఞుఁడనై యుంటిని. దానింగూర్చి మీరిప్పుడు చెప్పినందువలనఁ బ్రయోజనంబేమున్నది? మీరు చేసిన యుపకారంబులకుఁ బ్రత్యుపకారముగా సీతాన్వేషణంబునకై నేనుబడిన శ్రమమంతయు మీకుఁదెలిసియేయున్నది. నేనుర్వీసుత నన్వేషించుటకు హనుమదాదులను బంపకపోయినచో నీయగ్రజుని సంగతి యేమైయుండునో నీకే తెలియును.

లక్ష్మ—ఔరా! ఎంతవాడవైతివి. కానిమ్ము. నీ గర్వమిప్పుడే గ్రక్కించెదను.

రామ:—సుగ్రీవా! అనవసర ప్రసంగముతో నేమిపనియున్నది. యయాతిని విడిచి మనమైత్రికి భంగముగలుగకుండ నొనర్పుము.

సుగ్రీ—దేవా! అదితప్ప మరేకార్యమును మమ్ము సేయుమన్నను జేయుదుము. నీతో యుద్ధము సేయవలయునన్న తలఁపు మాకెన్నటికిలేదు. యయాతి ధర్మవ్రతాచార నిరతుండని నీకుఁదెలిసియేయున్నది. అట్టిచో నన్యాయంబుగ నీగాథేయునిమాటలువిని యిట్లుసేయుట పాడిగాదుకావున నాతనిరక్షింపుము.

రామ:—అట్లయిన నేనుజేసిన ప్రతిజ్ఞ విడువుమందువా?

హను—అభయమునిచ్చి యెప్పుడు యయాతిని విడువుమందురా?

లక్ష్మ—మీరు యుద్ధమునకే కృతనిశ్చయులై యున్నట్లు గనుపించుచున్నదే

హను—యయాతివలన నావంతయు దోషంబులేదని యెటింగియు నతని రక్షించినచో యుద్ధమవసరమే.

లక్ష్మ—(రాముని జూచి) అగ్రజా! వీరి హృదయంబు లెటింగితివి గదా! ఇంక నాలోచింపఁబనిలేదు. (రాముని జూచి)

ఉ. అంచితసంతసంబున ర ♦ ణావనిలోపల శౌర్యవృత్తిమై
మించి పరాక్రమించెదమ ♦ మేదినినెల్ల నవానరంబుగా
వించెద; నెల్లదేవతలు ♦ వేడ్కనుబొందఁగ, నీ యయాతిని
ప్పించెద నీకు నీప్రతిన ♦ వేగముదీర్చుకొనంగ రాఘవా!

(సుగ్రీవునిఁజూచి) సుగ్రీవా!

మ. ఇఁక నీమాటలతో ప్రయోజనము లేదింకైన యుద్ధంబునన్
బ్రకటప్రాభవ ధైర్యశక్తిమెయి ని ♦ ల్వంజూతు మొక్కింత జం
కక; మారాముఁడు జూచుచుండఁగను వీ ♦ కన్నిన్ను నారాచజా
ల కఠోరాహతి ద్రెళ్ళఁ జేసెదను నా ♦ లంబందు తారాపతీ!

సుగ్రీ—లక్ష్మణా! ఎన్నియైనను బలుకవచ్చునుగాని చేయుటమాత్రము దుర్లభము సుమా?

తే॥ గీ॥ మున్ను రావణునిశక్తిచే ♦ మూర్ఛమునుఁగ
నితఁడు సంజీవిఁదెచ్చి నీ ♦ కిడుటచేత

(హనుమంతుని జూపి)

బ్రతికియుంటివి కాదె నీ ♦ పరబలంబు
ధైర్య మెమ్మాటనుండెనో ♦ తలఁపుమయ్య.

కావున్నన్నీ చేతఁబడి [illegible] నృక్కుఁడి రక్కసులని తలంపకుము. లక్ష్మ— (ఇరువురును రణంబునకు మొనసి యుద్ధము చే

యచున్నారు.)

లక్ష్మ — (సుగ్రీవునిఁదన్నఁగా పాఱిపోవును) (లక్ష్మణుం డతనిని వెం టాడించును)

రాము—

శా. సుంతేనిన్ మదిజంకులేకయవురా! సుగ్రీవునిన్ గూడి దు
ర్దాంతప్రాభవమేర్పడన్ మములసం గ్రామంబులోఁ దాఁకఁగా
సంతోషంబునవచ్చి పారుకపినం తే స్వామితోఁ బాధకే
పంతంబూనుచు నిల్చెమో యి గుణధా మా! వీరచూడామణీ.

[తెఱలో]

[అగ్రజునియాజ్ఞ ననుసరించుచున్నాఁడ]

రాము—హనుమంతునిఁ గాంచి హనుమంతా! ఇటురమ్ము.

హను—(కరంబులు మోడ్చి) దేవా! ఏమి సెలవు?

రాము—నీవు నాకుఁ బరమభక్తుఁడవు. నీయెడల నాకెంత ప్రేమము న్నదో నీవే యెఱిఁగియుంటివి. దానింగూర్చి నేనువర్ణింపనవ సరములేదు. నాకపవాదవచ్చినచో నీకపవాదవచ్చినట్లేకదా? అట్టియెడఁ నేనుజంపుదునన్న యయాతికి నీవభయమిచ్చుట దగునా?

హను—దేవా! నేనది దెలియక చేసితిని. పిదప బశ్చాత్తాపమందితిని.

రాము—ఇప్పుడు తెలిసినది గావుననింక నతనిని విడువుము.

హను—అభయమిచ్చి మరలవిడుచుట ధర్మమైనకార్యమా? దేవా! నీకు దెలియని పరమధర్మంబు లీజగంబున లేవు. నేనిప్పాటిట్టినీచ కార్యము జేసితినేని లోకులు నన్ను నీచదృష్టితో జూచెదరు. నాయాత్మతిరుగ విముక్తిని బొందనటువంటి నరకకూపమునఁ బడగలదు. ఇట్టియకార్యమును జేయుమని నన్ను బ్రోత్సాహ పఱుపనీకుఁదగునా?

రాము—తెలియక చేసితివి కావున నతనిని విడువవచ్చును.

హను—మహానుభావా! నీవెంతచెప్పినను నాచిత్తంబధర్మోద్యోగం బునకు సమ్మతింపదు. ఈయయాతినృపాలుని చరిత్రంబంత యు నీవెఱింగియేయుంటివి. ఇతఁడుధర్మస్వభావుండుగాని దు ష్టచరిత్రుఁడుగాఁడు. ఈకోపస్వభావుం డైన విశ్వామిత్రుఁడు ముందుగఁదన్నుఁబూజింపలేదని కోపమూని యున్నవి రెండు ను, లేనివిరెండును గల్పించి నీతోఁగొండెంబులను బల్కఁగా నీవు నమ్మియాతనిని వధించుటకుఁబ్రతిజ్ఞబూనితివి. ఇయ్యది నీవుచేయవలసిన కార్యముకాదు. కావున నాయందుండుకృ పచేతనైనను, యయాతినిరక్షించి,త్రిలోకఖ్యాతిఁగాంచుము.

విశ్వా—(కోపముతో) ఏమీ! హనుమంతా! నీవు మమ్ముగూడ ధిక్కరించుచుఁ బలుకుచుంటివే!

హను—గాధేయా! ఇందు ధిక్కరించుటయేమున్నది. నీసంగతి యెవ్వ రికిఁదెలియదు.నీవుసహజకోపస్వభావుండవు.ఒకరిభాగోర్వవు.

రాము—హనుమా! పెద్దలను దిరస్కరించుట నీకుఁదగదుసుమా!

హను—ఇందుఁదిరస్కారమేమియును లేదు.ఉన్నదున్నట్లువచించితిని.

రాము—సరియే. ఇప్పుడది యంతయునేల? యయాతిని విడిచెదవా లేదా?

హను—అదితప్ప నీవేది యాజ్ఞయిచ్చినను జేయుదును.

రాము—నీవు నాతో యుద్ధముసేయుటకే నిశ్చయించితివా?

హను—నీవు నన్నుఁ జూచియైన యయాతిని రక్షింపకపోయినచో నయ్యదియే నిశ్చయము.

రాము—ఔరా! హనుమంతా!

తే॥గీ॥ పరమభక్తుండ వంచును ♦ భావమందుఁ
దలఁచితినిగాని యీరీతి ♦ దలఁప నైతి

పాముసకుఁ బాలువోసిన ♦ భంగియయ్యె
భవ్యభవదీయ మైత్రి హ ♦ స్మంత! యిపుడు.
ఇంత కృతఘ్నుండవని యెన్నఁడు నెంచలేదే.

హను—దేవా! నేను నీతో యుద్ధము సేయువలయునన్న తలం పెప్పుడును బూనియున్న వాఁడనుగాను. ఇయ్యది కాలగతినిఁ బట్టివచ్చినది. మున్ను నీవు సీతం గోల్పోయి యరణ్యంబులఁ బడిచరించుచు ఋష్యమూకంబున కరుదేర, మీకును సుగ్రీవునకును నేనేకదా మైత్రిఁ బాటించితిని సీతాన్వేషణంబునకై మరియొక్కరి కశక్యమైన యంభోరాశి నిదరించి నేనేకదా లంకఁ జొచ్చి, సీతామహాదేవిం గాంచి మరలివచ్చి యామెవార్తం దెలిపి మనువంశంబును నిలఁబెట్టితిని. సంగరంబున రావణుని శక్తిచే మూర్ఛమునింగిన లక్ష్మణుని బ్రతికించుటకై నేనేకదా సంజీవిఁ దెచ్చితిని. నీకరుణఁగోరియే కదా నేనింత శ్రమపడితిని. అట్టిచో నేను నీతో నిష్కారణ వైరంబు బెట్టుకొందునా! అట్లైనన్నటికినిఁ దలంపకుము ఇప్పుడైనను నీకృపాబలంబె యాఁతగాఁ గైకొని, యయాతిని రక్షించెదను.

రాము—మారుతీ! ఒక వేళ నీవు "శంకరవరంబున జన్మించినాఁడను గదా! నాకేమిభయంబు" నితలంచి గర్వించియుంటివేమో నాప్రతిజ్ఞ దీర్చుకొనుటకై నిన్ను విడుచువాఁడనుగాను.

హను—మహానుభావా! నేను శంకరవరంబుచేఁ బుట్టితినని గర్వించుటలేదు. రామునిదయయున్న దికదా యని గర్వించుచున్నాను.

రాము—హనుమంతా! నీవుదూరమాలోచించుకొనుము. మనస్నేహంబునకు భంగముగలిగినచో నీకేమియుఁ బ్రయోజనము లేదు.

హను—దేవా! ఏమైననుసరే. నేను మాత్రము యయాతిని విడువను. ఎట్టి వేళలందు నైనను నీనామస్మరణంబు నేను విడుచువాఁడ

సుగ్రీవుడు.

రాము—ఇంక మనకు యుద్ధముతప్పదా!

హను—అయ్యది స్థిరపఱచుటకు నీవే కర్తవు.

రాము—హనుమంతా! నీతో రణంబొనర్చుటకు నాచిత్తంబు సమ్మతింపకున్నది. కావున నట్లుబలికితినిగాని నీకుభీతిల్లితినని మాత్రముతలంపకుము.

హను—దేవా! ధర్మసంరక్షణార్థమైకదా మనమిరువురమును సంగ్రామము సేయుచుంటిమి. కావున సందియంబందవలదు.

రాము—ఇంక నీతోమాటలతోఁ బ్రయోజనము లేదు.

మ. సురవిద్యాధరకిన్నరోరగులమున్ ♦ సొక్కించి దర్పంబునన్
జిరకీర్తిన్ గయికొన్న రావణు ననిన్ ♦ జెండాడితీ వెంతకున్ వా
నరమాత్రుండవు చూడుమీయిపుడె జ ♦ న్యంబందు నిన్నిప్పుడే
సురలోకంబును జేతు వానరవరుల్ ♦ శోకింపగా మారుతీ.

20. అనుబంధము.

(అస్త్రమును బ్రయోగించుచున్నాఁడు.

హను—దేవా! నీకరుణగల్గి వర్ధిల్లుచున్న నన్నీయస్త్రంబేమియుఁ జేయజాలదు ఇదిగో దీనినిఖండించితిని. నీతో నింకొకమనవి చేసికొనుచున్నాను. నీవొక్కింతకాలముఁరణంబాపుము. మనకుఁగలహము బెట్టినది యీవిశ్వామిత్రుండు గావున నీతనిరూపు మాపెదను. (విశ్వామిత్రునిపై శరవర్షము కప్పుచున్నాఁడు.)

విశ్వా—(కేకలిడుచు) ఇదియేమిపాపము రామా! రక్షింపుము. రక్షింపుము.

రాము—గురువర్యా! భయముందకుడు. ఇతనిగర్వమడంచెదను. హనుమా! నాయుండనున్న గాధేయునిఁ జేజిచూచుటవోతులకుశక్యమా?

హను—(విశ్వామిత్రుని జూచి) ఓరీ దుర్భాగ్యా! ఎందుఁ బోయెదవు. నిన్ను జంపినచో మాకెల్ల వాంఛితము తీరదు కావున:

తే॥ గీ॥ మారుతాత్మజు శరముల ♦ బారిపడక
పారిపోవఁగఁ జూచుట ♦ భవ్యచరితు
డైన రామునితోఁ గొండెంబు ♦ లన్ని పలికి
(యయాతింజూచి) యితని జంపించుట యని ♦ తెలిసినావా!

(శరవర్షము గురిపించును)

రాము—హనుమా నీ వెందు బోయెదవు? (బాణములను విడుచుచు న్నాఁడు.)

విశ్వా—రామా! రక్షింపుము. రక్షింపుము. యయాతిని నీవు వధింప నవసరము లేదుగాని, ముందీ హనుమంతుని బారినుండి నన్ను రక్షింపుము. నే నొనర్చిన ప్రతిజ్ఞ నేనే విడిచెదను. నన్ను రక్షింపుము.

రాము—మునీంద్రా! నీ ప్రతిజ్ఞ నీవు విడిచెదవు. నేను యయాతిని జంపెదనని ప్రతిజ్ఞ జేసితిని. నేనూరకొన్న దానికి భంగము కదా. కావున నేను జంపియే తీరవలయును.

[పరమేశ్వరుఁడు ప్రవేశించుచున్నాఁడు]

(అందఱును నమస్కరింతురు.)

పర—రామా! భక్తునితోఁ గయ్యంబునకుఁ గడఁగితివా?

రాము—పరమేశ్వరా! సమస్తంబు నెఱింగియుండియు నిట్లనుట యేల?

పర—గతించినదాని కేమి? విశ్వామిత్రుఁడు తాను జేసిన ప్రతిజ్ఞనే విడుచుకొనుచున్నాఁడు. కావున యయాతి సంరక్షణ నీక వశ్యము కర్తవ్యమై యున్నది. దీనం జేసి నీకు ధర్మహాని లేదు.

రాము—ఆజ్ఞ ననుసరించెదఁగాక! (యయాతింజూచి) యయాతీ! ఇ

టుదమ్మా. భయంబుబోయును.

యయా—(రామునకు నమస్కరించును.)

రాము—హనుమా! కాలగతినిబట్టి యీ స్వల్పకలహంబు మనకుఁ
గలిగినది. ఇయ్యది నీవింక మఱచిపొమ్ము.

హను—

శా. దేవ స్త్వచ్చరిత్రునిన్నును మదాం ♦ ధీభూతచిత్తుండనై
భావింపంగను లేక జన్యమున భూ ♦ పాలాగ్రణీ గావఁగా
నీవైరంబుదలంచి గర్వినయి నే ♦ నిష్ఫల్గనిగా జాఁకి యే
మేవో భాషల నాడినాఁడ నిఁకఁ దం ♦ డ్రీ నన్ను మన్నింపవే!

(నమస్కరించును)

రాము—హనుమా! లెమ్మా. లెమ్ము.

తే॥ గీ॥ మద్యశమువృద్ధి బొందింప ♦ మానిఁదలంచి
యీయయాతికి నభయంబు ♦ నిచ్చినావ
టంచు మానసంబందుఁ ద ♦ లంచువాఁడ
వితతవిద్యాప్రసాద! మా ♦ రుతికుమార!

కాలగతింబట్టి వచ్చినదానికిఁ జింతింపకుము.

విశ్వా—(హనుమంతుని జూచి)

మ. హరకారుణ్యవరప్రభూతుడవు నే ♦ ద్యాంతార్థవిజ్ఞానశా
స్త్రరహస్యాగమవేది వారయు భవి ♦ ష్యద్బ్రహ్మవుగా రామస
చ్చరణాంభోరుహచింతనారతుఁడవై ♦ శ్వర్యప్రభావుండవుగా
నరిమొవ్వారలు నీకు భూతలములో ♦ నగా! శ్రీమరున్నందనా!

హనుమంతా! మీకిరువురకును నీపోరాటంబుఁగల్గించినకారణంబనూ
యుకాదు. మీయిరువురి చిత్తంబుల నరయుదఁదలంచియిట్లో
నర్చితిని. రామునియందున్న నీభక్తిపన్నాతీతంబని నాకిప్పు
డుతెలిసినది.

రాము—హనుమా! యయంతిరక్షింపఁబడెను. ఇంకనీకేమి కావల యును.

హను—నీకటాక్షమెప్పుడును నాపైనుండుటయే నాకోరిక. మరియు నిట్లగుగాక!

మంగళం మహత్. శ్రీ శ్రీ శ్రీ.

భూతలమునఁ బ్రజలు ♦ భూరిసుఖముల్ కనుచుఁ
పుణ్యమతులై వెలయుగాతన్
నీతముగవర్షములు ♦ నేలబడఁగానెపుడు
నిండుఫలమీయుత పొలంబుల్
ఖ్యాతిగనురాజుఁడఁ ♦ గారవముత జనంబులతి
గౌరవము భక్తిననిశంబుఁ
నేతయునుధర్మగతి ♦ నిఁదాలఁగకే పుడమి
నిన్ పతియునేలు నతిరక్తిన్.

ఇది షష్ఠాంకము.
సంపూర్ణము.



నాల్గవ పేజీలో ఒకటవ అనుబంధము.

"మునిజననుత కమలాసన సన్నిభ" అనువరుస.

అనవరతము మిమునాత్మను మ్రొక్కెద
మునీంద్రులారా! బుధనుతులారా
ఘనగుణురారా; కల్పవృక్షనిభులారా! ॥అన॥
మీశుభదర్శన| మేపదివేలగు! నాసదనము గడు పావన
మయ్యెను| దాసుఁడననువము| దయగొని ప్రోవుడు॥అన॥

పదవ పేజీలో రెండవ అనుబంధము.

"కన్నులకు, బాగత్తలై, నారమదంబు" అను వరుస.

సరిసరి! దుర్మదాంధ! తెలిసెనీమది!
ఎఱుఁగవె మాచిపెద్దలు। చెరుపనె నిన్ను చాలగ॥సరిసరి॥
మదిని భయముఁగొనరా నా! మహిమఁజూపక యెమాన।
సదనమునకుఁబిలిచిపూజ। సలుపవ్వుర। పదుల నెంచి॥
దుర్మదాంధ॥
వేధసము। డననుమాని। వీనిపూజసల్పితివా!
గాధిసుతుని। క్రోధవిధము। గాంచ నేరవొర। ఛీ।
దుర్మదాంధ।

పదునాల్గవ పేజీలో ఐదవ అనుబంధము.

"మనమైలమితే—భంగుకాలోతా" అనువరుస.

అకటా! మదిలోఁగడునార్తిగల్గెనే। మందునిట్టిచెడు వేట!
కడు। లికమకలిట్టులు పొందవలసె హా। తిండిగాననీ పూట
నే। నేలవిడిచితినికోట। మది। చాలనుడిగెనామాట।
యే। మూలలతడిలేదునోట। నెటు। మొత్తుకొందునీచోట॥అకటా॥

ఇరవైమూడవ పేజీలో ఆరవ అనుబంధము.

"మునికుల[illegible]రామా॥ ఘన[illegible]" అనువరుస.

యతి। నాథ! కావుమయ్యా! అపు। [illegible]య్యా!
మతి। క్రోధమూననేలా। నను బాధ[illegible]!
కరు। ణించి [illegible]దేవా। [illegible]సద్భావా!
కరు[illegible]నిన్నే[illegible]। నిన్ను[illegible]చెదను॥యతినాథ॥

నలభైయొకటవ పేజీలో పదునొకండవ అనుబంధము.

"జగదీశుమాయలను వర్ణింపను। నేవాఁడెంతటివాఁడను" అనువరుస.

ఎంతని నేనుదువాఁడ। పర మాత్ములీలలను। వర్ణింపఁగఁదగ॥ నెంతని నేనుదు॥

చింతల। జివికించు। సంతోష మొసఁగి చు

వింతగ నాడించు। వేదించు నలరింపు నెంతని నేనుదువాడ॥

మనుష్యవర్గమ్మా। మ్మాయలనుగన్గొనక

పూనుదు రెన్నో పన్నుల్। కదున్

జ్ఞానాంధులైనతంబులు। సంతోషమొందెదవు।

కానంగనేరరా! కంజాక్షుకల్పనల॥ నెంతని నేనుదువాడ॥

నలభైయాఱవ పేజీలో పదమూడవ అనుబంధము.

"కురుకులభూషణులారా! వరగుణశోభితులారా!" అనువరుస

ఇనకులవారధిసోమ। దనుజసమాజవిరామా।

జనకజచిత్తాభిరామా॥ఇనకుల॥

అనవరతంబునుసరిని। న్నంతరంగమునవిడి

ఘనతరసద్భక్తితోడఁ। గడుమునఁగొలుమజాడఁ

గనికరమొందఁదలఁచుచుఁ। గావుమా। వేగఁబ్రోవుమా। కరుణఁ

జూపుమా॥ఇనకుల॥

యేభైఒకటవ పేజీలో పదిహేనవ అనుబంధము.

"బలేమంచి చవుక బేరము" అనువరుస.

సరే! యింకభయము నొందకునా

హరుఁడును। హరియును। నజుఁడును జారంగనిమ్ము పోరువాడ॥సరే॥

తృణమునని౽| ౾ణమునసరి| వణకునటుల జేసెద|
మనంబందు| ధృ౼నిగ్రో నుము| మూనశయి దెడాసెద|| సరే|
నీకష్టము| తల్చితిని| నీకథ శ్రవణంబిచ్చితిని|
శోకంబిక వీడుము శుశ్లోక చరిత| సుజననుతా!
నీకయినేనిల్చువాడ| నిక్కమ్ముదిరమ్ము లెమ్ము||సరే||

అరవైఎనిమిదవ పేజీలో పదునెనిమిదవ అనుబంధము.

"శ్యామసుందర బన్సివాలా మతువాలా" అనువరుస.

సుందరనీలమేఘశ్యామా| హా! రామా! గుణధామా! భా|

సురరవి వంశసోమా!

సంగరభీమా! సన్నుతనామా! రా|

తృసమహాతీరవిరామా| హా! రామా! గుణధామా!

||భాసురరవివంశసోమా||

ధన్యుడనైతిన్ దల్పగ నిక
గణ్య ధీశా! కరుణాకరా||భాసురరవి||

డెబ్బదిరెండవ పేజీలో పందొమ్మిదవ అనుబంధము.

రఘురామా! గుణధామా! హా!
యఘరహితాత్మా! ని| నాత్మనెంతు||రఘు||
శరణుజేరిన| వాడివిడచుటది| శాస్త్రసమ్మతమె? దేవా
యదిపరమపాతకము గాదా
కరుణనుగానుమా| మొఱవినుమా||రఘురామా||

స్త్రీ సాహసము.

ఈనాటకము, శ్రీ "సురభి" కంపెనీ వారలచే వాడబడు కాంతామతినాటకము ననుసరించి వ్రాయబడినది.

సుశీల తనతండ్రికి విరోధియగు వత్సరాజును బెండ్లాడ నిశ్చయించుకొని, చెలియగు భారతితో వనవిహారము చేయుట. సుశీల పరిణయమై యొకనాడంతఃపురంబున సఖియగు ప్రియంవదతో భర్తకొరకై నిరీక్షించుచుండుట. భర్తయు తాను భార్యాసమేతుడయి వనవాసంబునకేగ నిశ్చయించిన విధంబెరిగించుట. సుశీలయు వల్లెయని, భర్తవెంట వనవాసంబునకరుగుట. ధనపాలుండను వైశ్యునిచే మోసముజెంది ఇరువురును వేరువేరు మార్గములబడిజనుట. సుశీల వైశ్యునియింటను, కిరాతులచెంతను తన మానభంగము గాకుండ గాపాడుకొని, తుదకు పతిని జేరి, రాజ్యంబుగొని సుఖులై యుండుట మొదలుగాగల కథయంతయు పూర్తిగావర్ణింపబడినది. పఠనమున కారస ముప్పతిలుచుండును. శైలిజూపుటకీ క్రింది పద్యములుదాహరణములు.

ఉ. భళిరే కాంచితిగాంచితిన్ గుణమణిన్ ♦ భామాశిరోర
త్నమునున్ జలజాతేక్షణం బద్మగంధినవలన్ ♦ జక్కస్తనిన్
నలకుంతల విభ్రాజిత పూర్ణచంద్ర నిభ ♦ వక్త్రన్ నాసుశీలా
సతిన్ విలసద్విష్ణుపదాంబుజ చింతనపరన్ ♦ విద్యుల్లతాప్రవాళాధరన్॥

సీ॥ ఎయ్యది కాపురంబభిదయెయ్యది ♦ యెవ్వరునీదుతండ్రి పే
రియ్యెడ కేలవచ్చితివి కెన్నిదినంబులు ♦ నిల్చువారగతం
బెయ్యది యేపురంబునకు నేగెద ♦ విచ్చటనుండి తేటగా
జయ్యన దెల్పుమా వినగ సంతస మ ♦ య్యెనురాకుమారకా॥

వెల రూ 0-8-0 లు మాత్రమే.

వలయువారు:— ఆర్. సంజీవరావు అండ్ సన్స్,
బుక్కుసెల్లర్సు అండ్ స్టేషనర్సు,
విజయనగరం, ఆక వ్రాయవలెను.

క్రొత్తనాటకము! రసభరితము!

పరశురామగర్వభంగము.

అను,

శమంతపంచకము.



మాతృదోషనివారణార్థమై పరశురాముడు హిమశైలంబున కఠినతపమాచరింప, పరమేశ్వరుడు పార్వతీ సహితుడై కిరాతరూపంబున ప్రత్యక్షమై వలయు వరంబులొసగి, శస్త్రాస్త్ర విద్యోపదేశంబుగావించి, పరశువును అస్త్రమొసంగి, అమరావతినిగాన ఇంద్రుని వెంట నంపుట. తండ్రియగు జమదగ్నిని, కామధేనువు నీయనందులకు కార్తవీర్యార్జుని మంత్రియగు చంద్రగుప్తుడు జంప, ఇరువదియొక్కమారు క్షత్రియకులంబును సంహరింప పరశురాముడు ప్రతినదాల్చుట. పరశురాముడు కార్తవీర్యార్జునితో యుద్ధముజేసి జయించి, కైలాసవాసునికడకేగుట. ద్వారముకడనున్న వినాయకుడు లోనికిపోవ వీలులేదని వారింప నాతనిపై గినిసి తనగదతో నొకదంతమును విరుగగొట్టుట. అంతట పార్వతీపరమేశ్వరులు, శ్రీమహావిష్ణు ప్రత్యక్షమై. పార్వతీశోకంబువారించి పరశురామునకు నిజాశ్రమంబునకు బోవననుజ్ఞనొసగుట అంతట పరశురాముడు తననివాసంబునకురా, స్నేహితుడగు సునందునిచే తలిదండ్రులమృతిని విని చింతించి, మును జేసిన ప్రతిననుపూర్తి చేయుటకు తిరిగి దీక్షవహించుట. పిదప నొకనాడు దశరథరామునిచే భార్గవరాముడు గర్వభంగమొందుట.

వెల రూ **0-8-0** లు మాత్రమే.

ఇట్లు,

ఆర్. సంజీవిరావు అండ్ సన్.,

బుక్కు సెల్లర్సు,

విజయనగరము.

